

పంచాయతీ నిధుల ఆడిట్ అభ్యంతరాలపై విచారణ

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి)



మండలంలోని ఐతేపల్లి గ్రామపంచాయతీ 2022-2023 ఆర్థిక సంవత్సరం నిధులకు సంబంధించి ఆడిట్ అభ్యంతరాలపై తిరుపతి డివిజనల్ పంచాయతీ అధికారిణి రూపా రాణి బుధవారం ఆడిట్ నివేదికను తనిఖీ చేశారు. సర్పంచ్ ఫాజీలా, పంచాయతీ కార్యదర్శి ఉషా రాణి లు పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు స్థానికులు సీఎం ఫేషికి ఫిర్యాదు చేయడంతో నిధుల దుర్వినియోగం పై విచారణ ప్రారంభించామని డి ఎల్ పి ఓ రూపా రాణి తెలిపారు. పంచాయతీ నిధుల దుర్వినియోగానికి సంబంధించి రికార్డులను తనిఖీ చేస్తుండగా మరికొన్ని అక్రమాలు జరిగినట్లు విచారణ అధికారి గుర్తించి రికార్డులను సీజ్ చేశారు.



మెడికల్ కాలేజీ ఎదుట జూనియర్ డాక్టర్ల నిరసన

మహిళలకు రక్షణ కల్పించండి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి, తిరుపతి టౌన్

దేశంలోని మహిళలకు రక్షణ కల్పించేలా పటిష్టమైన చట్టాలను అమలుపరచాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తొట్టంబేడు ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం నిర్వహించిన సభనుద్దేశించి ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు చుట్టు గురవయ్య మాట్లాడుతూ మోడీ పాలనలో మహిళలకు భద్రత కరువైందన్నారు. మహిళలను చెరబట్టిన అగంతకులకు మోడీ ప్రభుత్వం కొమ్ముకాసిందని విమర్శించారు. కలకత్తాలో ఓ మెడికల్ కాలేజీ జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి దారుణంగా హతమార్చిన ఘటనలో నిందితుడిని ఇప్పటివరకు పట్టుకోలేదని విమర్శించారు. పోలీసు ఇన్ఫార్మర్ గా పనిచేస్తున్న సంజయ్ రాయ్ అనే వ్యక్తి నేరాన్ని తానే స్వయంగా చేశాడని ఒప్పుకుంటున్నా అరెస్టు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఇకనైనా నిందితున్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, సుకుమార్, శశి, సాయి, హేమంత్, శ్యామ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో ఎస్వీ మెడికల్ కళాశాల ముందు నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ మాట్లాడుతూ కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం సిగ్గుచేటన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డాక్టర్లకే భద్రత లేకుంటే, సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేంద్ర, బాల, గణేష్, రవీంద్ర పాల్గొన్నారు.

ఎస్వీఎంసి జూ॥యర్ డాక్టర్ల ధర్నా

తిరుపతి సిటీ : కలకత్తాలో లేడీ డాక్టర్ పై జరిగిన అత్యాచారం , హత్య ఘటనలు పునరావృత్తం కాకుండా మహిళా డాక్టర్లకు సెక్యూరిటీ కల్పించాలంటూ శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజ్ జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు. బుధవారం మెడికల్ కాలేజ్ నుండి నిరసన ర్యాలీ బాలాజీ కాలనీ వరకూ నిర్వహించారు.

దేశభక్తి ఉట్టిపడేలా....హర్‌ఘర్ తిరంగా : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని దేశ భక్తి ఉట్టి పడేలా జిల్లా వ్యాప్తంగా చేపట్టాలని, కాన్వాస్ ఏర్పాటు చేసి సంతకాలు, హర్ ఘర్ తిరంగా, జైహింద్ తదితర దేశ భక్తి అంశం రాయాలని, జెండాతో ఫోటో సెల్ఫి దిగి హర్ఘర్ తిరంగా వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ నందు అన్ని మండలాల రెవెన్యూ డివిజన్ల అధికారులు, జిల్లా అధికారులతో జెసి శుభం బన్సల్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 15 న గురువారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జరుపుకోనున్న 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పెద్ద ఎత్తున జాతీయతా భావం దేశ భక్తి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, అదే విధంగా తిరంగా యాత్ర ప్రజా ప్రతినిధులతో కలిసి ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా వాట్సప్, ఫేస్ బుక్ , ఇంస్టాగ్రామ్ , ట్విట్టర్లలో జిల్లా వ్యాప్తంగా జరుపుకున్న తిరంగా కార్యక్రమం ఫోటోలను అప్లోడ్ చేయాలని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా లో సంబందిత పోటోలను షేర్ చేసి పబ్లిసిటీ చేయాలని తెలిపారు. హర్ ఘర్ తిరంగా యాత్ర ను మండల స్థాయిలో, మునిసిపాలిటి స్థాయిలో చేపట్టాలని, స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలు పోగొట్టుకున్న వారికి నివాళులు అర్పించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని వేడుకలని ఘనంగా నిర్వహించాలని తెలిపారు.




శెట్టిపల్లి సమస్య పరిష్కరించేలా చూడాలని మాజీ ఎంపి పి.మధుకు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

త్వరలోనే సిఎం దృష్టికి శెట్టిపల్లి సమస్య

'సదస్సు'లో మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

శెట్టిపల్లి భూబాధితుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, అవసరమైతే సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, రెవెన్యూ మంత్రి ఎ.శ్రీనివాసులును కలుస్తానని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు అన్నారు. బుధవారం వేమన విజ్ఞాన కేంద్రంలో 'శెట్టిపల్లి ఇళ్లస్థలాల పోరాట కమిటీ' ఆధ్వర్యంలో సదసుస జరిగింది. ఈ సందర్భంగా పి.మధు మాట్లాడుతూ 34 ఏళ్లుగా పోరాటం చేస్తున్న శెట్టిపల్లి భూబాధితుల సమస్యను టిడిపి, వైసిపి పార్టీలు పరిష్కరించకపోవడం అన్యాయమన్నారు. సిపిఎం పోరాటాల ఫలితంగా రెవెన్యూ అధికారులు ప్రొసీడింగ్స్ ఇచ్చారని, స్థలాలు చూపడమే తరువాయి అన్నారు. ఎన్నికలై రెండు నెలలు దాటినా శెట్టిపల్లి సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారం అవుతుందని, న్యాయం చేస్తారని మూడువేల మంది బాధితులు ఎదురుచూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు స్పందించి శెట్టిపల్లి భూబాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. సమస్య పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, సిపిఎం నగర కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వేణు, శెట్టిపల్లి ఇళ్ల స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ రాధాకష్ణ, ఎండి శ్రీను, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు

ఉయ్ సపోర్ట్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో...

విద్యార్థుల చదువు... దేశానికి వెలుగు..

టెన్త్ ప్రతిభావంతులకు బహుమతి పురస్కారాలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'విద్యార్థిని విద్యార్థుల ఉన్నత చదువులు దేశానికి వెలుగు' అని తిరుపతి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కె.బాలాజీ అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పండిట్ జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో బుధవారము ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్ అధ్యక్షతన తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ లోని తొమ్మిది ఉన్నత పాఠశాలల్లో గత విద్యా సంవత్సరంలో (2023.- 24) ప్రథమ, ద్వితీయ, తతీయ ర్యాంకులు సాధించిన 27 మంది విద్యార్థినీ విద్యార్థులకు, అలాగే తొమ్మిది నగర పాలకఉన్నత పాఠశాలలకు సంబంధించి ప్రథమ, ద్వితీయ, తతీయ ర్యాంకులు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులను, మెమెంటోలు, మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి డివిజన్ ఉపవిద్యా



శాఖ అధికారి కె బాలాజీ, మండల విద్యాశాఖ అధికారి తిరుపతి అర్బన్ భాస్కర్ నాయక్ ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ , ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజినల్ డైరెక్టర్ తహ సున్ని సా బేగం, పోరం ఆర్టిఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, సీనియర్ జర్నలిస్ట్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ మెంబర్ నడిమింటి చంద్రకళా రెడ్డి, విలాసిటీ నీట్ ఐఐటి అకాడమీ డైరెక్టర్ వీరశేఖర్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్ మెంబర్ రాజ్ కుమార్ హాజరయ్యారు. కే. బాలాజీ మాట్లాడుతూ తిరుపతి నగరపాలక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో జి. లక్ష్మణ్(590 మార్కులు) మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, మాడవీధి), కె మౌనిక, (580 మార్కులు) డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ మున్సిపల్ హై స్కూల్ కొర్లగుంట) అలాగే, ప్రదీప్ (579 మార్కులు, డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ మున్సిపల్ హై స్కూల్ కొర్లగుంట) విద్యార్థిని విద్యార్థులు ప్రథమ ద్వితీయ తతీయ స్థానాలను సాధించడం గొప్ప విషయమన్నారు. ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ తహ సున్నీసా బేగం 10వ తరగతిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమెంటో, కండువా, మెరిట్ సర్టిఫికెట్లు, అలాగే తొమ్మిది ఉన్నత పాఠశాలలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతిగా 10వేలు ముగ్గురికి అందజేశారు. యుటిఎఫ్ నాయకులు బండి మధుసూదన రెడ్డి, ఎస్ ఖాదర్ బాషా, నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

అన్ని పదవులు 'ఆమె'కేనా..!

తాజాగా డిప్యూటీ డిఇఒగా..

ఎవరికైనా ఒక పదవి ఉంటే న్యాయం చేయగలరు.. అలాంటిది ఒకే వ్యక్తికి మూడు నాలుగు పదవులు కట్టబెట్టడంపై ఉన్నతాధికారులకు 'ఆమె' అంటే 'స్పెషల్' ఏంటో అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆమె నాయుడుపేట మండల విద్యాశాఖాధికారి. ఒక మండలంపైనే పూర్తిస్థాయి అవగాహన లేని ఆమెకు, రెండు మూడు పాఠశాలల ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇవ్వడంలో ఆంతర్యం ఏంటో మరి. బాధ్యతలు 'ఆమె'పైనే ఉన్నా, ప్రతి చిన్న విషయానికీ ద్వితీయ విద్యాశాఖాధికారిపైనే 'డిపెండ్' అవుతారన్నది అక్షర సత్యం. తాజాగా జిల్లా ఉప విద్యాశాఖాధికారిగానూ బాధ్యతలు అప్పగించడం గమనార్హం.

ప్రజాశక్తి - నాయుడుపేట

మీడియా గాని, విద్యార్థిసంఘాల నాయకులు పాఠశాలలకు సంబంధించి ఏ చిన్నపాటి సమాచారం అడిగినా ద్వితీయశ్రేణి నాయకునిపైనే ఆధారపడాలి. 'ఆమె'కు నాయుడుపేటే కాకుండా పక్క మండలమైన పెళ్లకూరుకు ఇన్‌ఛార్జి. పెళ్లకూరు మండలంలోని ఏ విద్యార్థికి ఏ అవసరం ఉన్నా వ్యయప్రయాసలతో నాయుడుపేటకు రావాల్సిందే. రెండు మండలాల్లోనే పూర్తిస్థాయిలో పర్యటించని ఆమెకు తాజాగా రెండు డివిజన్లకు జిల్లా ఉప విద్యాశాఖ అధికారిగా అధికారులు బాధ్యతలు అప్పగించడం విస్మయానికి గురిచేస్తోంది. ఆయా ప్రాంతాల్లో ఎంతోమంది అర్హులు ఉన్నా, జిల్లా ఉప విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు అప్పగించడంపై విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ముక్కున వేలేసుకుంటున్నాయి. నూతన విద్యా విధానాల వల్ల ప్రభుత్వ విద్య రోజురోజుకూ నిర్వీర్యమవుతున్న తరుణంలో ఏమాత్రం పట్టించుకోని అధికారికి నాలుగు పదవులు కట్టబెట్టడం అవసరమా? అని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ బడులకు న్యాయం చేయని 'ఆమె' ప్రైవేట్ పాఠశాలల్లో 'వసూళ్ల'లో రికార్డు నెలకొల్పారన్న ఆరోపణలూ లేకపోలేదు. ప్రభుత్వ పాఠశాలలపై కంటే, ప్రైవేట్ పాఠశాలలపైనే ఆమెకు మంచి పట్టు ఉందని చెప్పవచ్చు. ప్రైవేట్ పాఠశాలల్లో ఉండే లోపాలే ఆమెకు 'కాసులు' కురిపిస్తున్నాయని తెలుస్తోంది. గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గాల శాసనసభ్యులు పాశం సునీల్‌కుమార్, నెలవల విజయశ్రీ జోక్యం చేసుకుని, పూర్తి విచారణ చేపట్టి, నియోజకవర్గ విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థిసంఘాలు ఘోషిస్తున్నాయి. రెండు మూడు మండలాలకే న్యాయం చేయలేని ఆమెకు, డివిజన్‌లో దాదాపు 17 మండలాలకు ఏ విధంగా న్యాయం చేస్తారనేది ఉన్నతాధికారులు ఆలోచించాలని విద్యార్థిసంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

ఇంటింటికీ తాగు నీటి కుళాయిలు : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీటిని సరఫరా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేను బుధవారం కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయంలోని అమెనిటీ సెక్రటరీ, అడ్మిన్ సెక్రెటరీ కలిసి వెళ్లి పట్టణంలోని ప్రతి ఇంటినీ పరిశీలించి ఆ ఇంటికి కుళాయి కనెక్షన్ ఉన్నదా లేదా? ఉంటే అది రికార్డు నందు నమోదు అయిందా లేదా? నీరు ఏ సమయంలో వస్తుందని తెలుసుకోవాలని అన్నారు. కుళాయి ఉండి రికార్డు నందు నమోదు కానివి, కుళాయి లేకుండా రికార్డులో ఉన్నట్లు చూపబడుతున్నవి, తెలుసుకోవాలని అన్నారు. ఇంటికి ఒక కనెక్షన్ ఉండి రెండుగా నమోదు కాపడినవి, రెండు కనెక్షన్లు ఉండి ఒకటి మాత్రమే నమోదు అయినవి, మీటర్ కనెక్షన్ల పై సమగ్ర సర్వే జరుగుతున్నదని అన్నారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం నగరంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన శుభ్రమైన నీటిని కుళాయిల ద్వారా అందించడమే అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ మౌర్య కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఓ. కే.ఎల్.వర్మ, ఆర్. ఐ.లు ప్రకాష్, మధుసూదన్ ఉన్నారు.



17న శెట్టిపల్లి చేపల చెరువు వేలం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నగరపాలక సంస్థ పరిధిలోని శెట్టిపల్లి చేపల చెరువుకు ఈ నెల 17వ తేదీ శనివారం వేలం నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని శెట్టిపల్లి చేపల చెరువు, చక్రాల బండ గుంటకు 17వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేయనున్నమని తెలిపారు. బహిరంగ వేలం నందు పాల్గొన్నవారు ఆధార్ కార్డు, పాన్ కార్డు, జిఎస్టి రిజిస్ట్రేషన్ పత్రములు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోల తో పాటు, పది లక్షల రూపాయలకు సాల్వేన్సీ సర్టిఫికెట్ లేదా బ్యాంకు గ్యారంటీ, పది లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలం నందు పాల్గొనవచ్చునని తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు 17వ తారీకు ఉదయం 10 గంటల లోపు నగరపాలక సంస్థ కార్యాలయము నందు ధ్రువీకరణ పత్రములు, డిపాజిట్ మొత్తము చెల్లించవలసిందిగా తెలిపారు.



వైసీపీకి ఎదురొడ్డిన వీరమహిళ మలిశెట్టి లక్ష్మి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

జనసేన నాయకులు, రాష్ట్ర బలిజసేన అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ ఆధ్వర్యంలో తిరుపతి అనంత వీధి కూడలిలోని బలిజసేన కార్యాలయంలో తిరుపతి నగర ఉపాధ్యక్షురాలు బలిజసేన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మలిశెట్టి లక్ష్మి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నగర కమిటీ సభ్యుల సమక్షంలో శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఆర్కాట్ కష్ణప్రసాద్ మాట్లాడుతూ వీరమహిళలను గౌరవించడం జనసేన పార్టీలో భాగమని, అందులో వైసీపీ అరాచకశక్తులు తన ఇంటి పై దాడి చేసినప్పుడు మలిశెట్టి లక్ష్మి ఎదుర్కున్న తీరును గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బలిజసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సురేష్, చెరుకుల నీలాద్రి , మలిశెట్టి లక్ష్మి , బాసికర్ల రఘు , శిరీష, ఆముదాల వెంకట కష్ణ, పద్మ, శేషమ్మ , శేషాద్రి ,ఆర్కాట్ సాయి , గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగోన్నతులు కల్పించాలి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించిలని, అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో మీటర్ రీడర్లు ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపారు.గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని అనేకదఫాలుగా కోరుతున్నా యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. మీటర్ రీడర్ల శ్రమను కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారన్నారు. ఐదు సంవత్సరాల క్రితం పీస్ రేటు ఒక సర్వీసుకు రూ.3.80 ఉండేదని, తమకు వేతనం పెంచక పోగా రూ.3.60 కి తగ్గించారన్నారు. కొత్తగా ఇచ్చిన టెండర్లలోనూ అదే పీస్‌రేట్ ఇచ్చారన్నారు.పీస్‌రేట్‌ను రూ.8కి పెంచాలన్నారు.20 తేదీలోపు సమస్య పరిష్కరించకపోతే కార్పొరేట్ కార్యాలయం మొదట మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ పాల్గొన్నారు.

నూతన డిఎస్పీకి అంబేద్కర్ చిత్రపటం బహూకరణ

ప్రజాశక్తి -రేణిగుంట

రేణిగుంట నూతన డిఎస్పి వెంకటాద్రిని బుధవారం ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన డిఎస్పిని శాలువాతో సన్మానించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా రేణిగుంట మండలంలో ఆషా స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి డిఎస్పీకి వివరించారు. తమ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని డిఎస్పి తెలిపారు.

ఆర్పీలపై రాజకీయ వేధింపులు మానండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఆర్పీలపై రాజకీయ వేధింపులు మానుకోవాలని సీఐటీయూ అనుబంధ ఆర్పీల సంఘం పట్టణ కార్యదర్శి లక్ష్మి అన్నారు. మెప్మా ఆర్పీలపై రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ అనుబంధ ఆర్పీల సంఘం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ పేదల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రభుత్వం మారగానే గత పాలకులకు అనుకూలంగా పనిచేశారన్న నెపంతో పలువురు ఆర్పీలపై రాజకీయ వేధింపులు మొదలయ్యాయని వాపోయారు. కైలాసగిరి కాలనీలో పనిచేస్తున్న ఓ ఆర్పీని రాజకీయంగా తొలిగించేందుకు కుట్ర పన్నారని వాపోయారు. తమకు ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేదనీ, తమకిచ్చిన బాధ్యతలను సక్రమంగా నెరవేరిస్తే రాజకీయ సంబంధాలు అంటగట్టడం సమంజసం కాదన్నారు. ఇకనైనా ఆర్పీల పొట్ట కొట్టే చర్యలకు ముగింపు పలకాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఆర్పీల సంఘం అధ్యక్షురాలు సరళ దేవి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, సంక్రాంతి వెంకటయ్య, వెలివేంద్రం, ఆర్పీలు శాంతి, అమ్ములు, శుభద్ర, హబీబా, లత పాల్గొన్నారు.





ప్రతి నెలా సివిల్ రైట్స్ డే నిర్వహించాలి

చెల్లం ఆనంద్ ప్రకాష్

ప్రజాశక్తి -తిరుపతిటౌన్

సివిల్ రైట్స్ చట్టం సక్రమంగా అమలయ్యేలా మండల స్థాయిలో ప్రతి నెలాఖరు రోజున తప్పక జరపాలని, పోలీస్ యంత్రాంగం, సంబంధిత అధికారులు పాల్గొనాలని ఆం.ప్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లం ఆనంద ప్రకాశ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్సీ కమిషన్ సభ్యులు తిరుపతి డివిజన్ తహశీల్దార్లు, పోలీస్ అధికారులతో సివిల్ రైట్స్ డే పై సమీక్షిస్తూ ప్రతి నెలా ఆఖరు రోజున సివిల్ రైట్స్ డే తప్పక నిర్వహించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ లపై అట్రాసిటీ లు జరగకుండా వారికి భద్రత మన రాజ్యాంగం నుండి కల్పించబడిందని, అసమానతలు ఉండరాదని అన్నారు. ఎస్సీ లపై ఎలాంటి దౌర్జన్యాలు జరగరాదని, అలాంటివి రిపోర్ట్ అయినప్పుడు నిబంధనల మేరకు తప్పక చర్యలు పోలీస్, రెవెన్యూ తదితర సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. 67 లక్షల రూపాయలు పెండింగ్ కంపెన్సేశన్ ఉన్నవాటిని త్వరితగతిన క్లియర్ చేయాలని, నిధుల కొరత ఉంటే ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కొన్ని చోట్ల బాగా సివిల్ రైట్స్ డే జరుగుతున్నాయని, మరికొన్ని చోట్ల ఇంకా సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగ



పుత్తూరులో భారీ ఎత్తున ర్యాలీ

ప్రజాశక్తి-పిచ్చాటూరు: హర్ ఘర్ తిరంగా ర్యాలీలిని బుధవారం పిచ్చాటూరు మండల కేంద్రంలో ఎంపీడీవో రాధా రాణి, తహశీల్దార్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలసి ఎంపీడీవో కార్యాలయం నుంచి సాయిబాబా గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓ హేమమాలిని, ఉపాధి ఏపీఎం నాగభూషణం, ఆర్ఐ సుధాకర్, వీఆర్వోలు ప్రియాంక, నాగభూషణం, పంచాయతీ కార్యదర్శులు రాధిక, విధ్యార్థులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: పుత్తూరు మండలంలోని హిమజా పాఠశాల విద్యార్థులు హర్ గర్ తిరంగా అనే నినాదంతో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ సురేంద్ర రాజు, కరస్పాండెంట్ యం.నిషీధ రాజు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అమరుల త్యాగం మరువలేనిదన్నారు. వారి త్యాగాలను దృష్టిలో ఉంచుకొని భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ధ్రువీ హిమజా, రేష్మ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: ఉపాధి హామీ పథకం ఏర్పేడు మండలం కోబాక పంచాయతీలో గత ఏడు నెలలుగా అమృత్ సరోవర్ పూడికతీత పనులు చేపట్టి, ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరడంతో అమృత్ సరోవర్ వద్ద జలకళ సంతరించుకుంది. అమృత్ సరోవర్ల వద్ద బుధవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి డ్వామా పీడీ సివి శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అధికారులు చంద్రశేఖర్ రాజు, అవిలాల దేవరి, బాలాజీ రావు, మనోహర్, పట్టాభి రెడ్డి, రవీంద్రుడు, ఫీల్డ్ అసిస్టెంట్లు అమ్ములు, వెంకటేష్, ఈశ్వరయ్య, పాండు, చందు తదితరులు పాల్గొన్నారు.



ఏర్పేడులో

క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.భువనేశ్వరి దేవి ఆధ్వర్యంలో 1000 మీటర్ల జాతీయ పతాకాన్ని విద్యార్థినిల చేత జాతీయ నినాదాలు చేస్తూ కళాశాల ప్రాంగణంలో ప్రదర్శన నిర్వహించారు. పింగళి వెంకయ్య రూపొందించిన వెయ్యి మీటర్ల జాతీయ జెండాని కళాశాల ప్రధాన భవనం నుంచి హాస్టల్ వరకు వెయ్యి మంది విద్యార్థులను చేత ప్రదర్శించడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులందరూ ఒక జాతీయ స్ఫూర్తితో ఉరకలేస్తున్న ఉత్సాహంతో ఆనందపరవశులయ్యారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతి, టిటిడి ఇంజనీరింగ్ విభాగం, దామోదరం, ఉదయ్ పాల్గొన్నారు.



శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో

'కేశవులు సేవలు మరువలేనివి'



ప్రజాశక్తి-గూడూరు టౌన్: సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ కేశవులు 4వ వర్ధంతి సంస్మరణ సభ గూడూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. జోగి శివ కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం గత 30 సంవత్సరాల నుంచి కేశవులు అనేక సేవలను అందించారని కొనియాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ శంకరయ్య, పట్టణ కార్యదర్శి సురేష్, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, మణి, చంద్రయ్య, నరసింహులు, రమణయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ మృతి తీరని లోటు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-దక్కిలి: దక్కిలి మాజీ ఎంపీపీ, టిడిపి సీనియర్ నాయకులు పోలంరెడ్డి వెంకటరెడ్డి మృతి తీరని లోటని బుధవారం స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. తాను 2009లో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన సలహాలు సూచనలతో తనకు అండగా నిలిచారని గుర్తు చేశారు. పోలం రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఇక సినీనటి శారద, పోలం రెడ్డి మృతి పట్ల బుధవారం వేరొక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. కాగా పోలం రెడ్డి అంత్యక్రియలు గురువారం ఉదయం ఆయన స్వగ్రామం మాటుమడుగు గ్రామంలో నిర్వహించనున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు.

'భారీ వాహనాలను అనుమతించొద్దు'

ప్రజాశక్తి-గూడూరు టౌన్: భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించ వద్దని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలోఓ విలేకరులతో మాట్లాడి భారీ వాహనాలు పట్టణంలోకి వస్తున్నందున ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ అన్నారు. నాయకులు నారాయణ, చైతన్య పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-వరదయ్యపాళెం: పంచాయతీ సర్పంచ్లు, కార్యదర్శులకు మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిసాయి. ఎంపీటీ శివకుమార్, హరిలు శిక్షణ తరగతులు చేపట్టారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



ప్రజాశక్తి- సత్యవేడు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని 'వివేక్ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ ట్రస్ట్' వారిచే రోగులకు బుధవారం బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. సత్యవేడు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 50మందికి ట్రస్ట్ ఫౌండర్ ఎస్.శరవనన్, కార్యదర్శి జి.రాజా ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రన్, ట్రస్ట్ సభ్యులు కృష్ణవేణి, కార్తీక్, శశికళ, కౌసల్య పాల్గొన్నారు.

మంచినీళ్లగుంట కలుషితంపై స్పందించండి: నరసింహాచారి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎంతో ప్రాచుర్యం కలిగిన తిరుపతిలోని మంచినీళ్ళ గుంట గత పది నెలల కాలంగా మురుగునీరు చేరి కలుషితమై స్థానిక ప్రజలను అనారోగ్య పాలవుతోందని ఎన్నిసార్లు అధికారులకు వివరించిన పట్టించుకున్న పాపాన పోవడం లేదని నగరపాలక సంస్థ కార్పొరేటర్ నరసింహచారి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ సరి లేకపోవడంతో మంచినీళ్ల కుంట పరిసర ప్రాంత నివాస ప్రాంతాలలో నీరు కాలుష్యమై ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించకపోతే మానవహక్కుల సంఘానికి, నిఘా విభాగం అధికారులను సంప్రదించి కేసులు పెడతామని హెచ్చరించారు. సమావేశంలో కార్పొరేటర్లు అనిల్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల ద్వారానే ఆర్థికాభివృద్ధి: నాగరాజు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మహిళా సంఘాల ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని రాస్ డైరెక్టర్ నాగరాజు అన్నారు. రాస్ ఆధ్వర్యంలో జన శిక్షణ సంస్థ సహకారంతో పట్టణంలోని రాస్ కార్యాలయంలో మహిళలకు టైలరింగ్, ఆర్య వర్క్, శిక్షణ పొందుతున్నారు. అందులో భాగంగా కొంతమందికి టైలరింగ్ మిషన్లను. రాస్ డైరెక్టర్ నాగరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆర్య వర్క్ చేసిన వారితో బుధవారం ఆయన ముఖాముఖి మాట్లాడుతూ శిక్షణ పొందిన వస్తు సామాగ్రి, ఆర్య వర్క్ లాభాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను ఆర్థిక కార్యక్రమాలకు వెచ్చించాలని వృత్తి శిక్షణ ద్వారా ఆర్థికంగా మెరుగుపరుచుకోవచ్చునని తెలిపారు. అనంతరం నలుగురు మహిళలకు టైలరింగ్ మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాస్ అధికారి రవి, ప్రకాష్, దివాకర్, జయంతి, మహిళలు పాల్గొన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: సెప్టెంబరు 14న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు పుత్తూరు మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి ఎస్సి రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం ఆదా అవుతుందని స్పష్టం చేశారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని, అప్పీల్‌కు అవకాశం లేదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆదాలత్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలి: సూర్య కుమారి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సమాజంలో అందరూ గౌరవించే విధంగా మంచి పౌరులుగా ఎదగాలని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఉండే బాలురకు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏ.సూర్య కుమారి సూచించారు. బుధవారం మంగళంలోని ప్రభుత్వ బాలుర గృహం, ప్రభుత్వ బాలుర పరిశీలన గృహాలను సూర్య కుమారి తనిఖీ చేశారు. వృత్తి నైపుణ్యాలను అందిపుచ్చుకొని సమాజంలో ఎదగాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. హర్ ఘర్ తిరంగా సందర్భంగా జాతీయ జెండాను ఊపి బాలురను ప్రోత్సహించారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ సూర్యకుమారి

కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి షణ్ముఖి రావు, బాలుర పరిశీలన గృహం పరిశీలకులు త్రినాథ్ రావు, చిల్డ్రన్స్ హెూమ్ ఫర్ బాయ్స్ సుదర్శన్ రెడ్డి, బాలుర సంక్షేమ అధికారులు మోహన్ బాబు, లక్ష్మీపతి, శ్రీధర్, మోహనమూర్తి, పుష్పలత, పుల్లమరాజు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం: ఆర్‌డీవో

ప్రజాశక్తి-గూడూరు టౌన్: 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఆగస్టు 15వ తేదీ గురువారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని గూడూరు ఆర్‌డీవో కిరణ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఎస్పీ రమణ కుమార్ ఆర్డీవో కిరణ్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్చం అందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై వివిధ శాఖల అధికారులకు ఆర్‌డీవో పలు సూచనలు ఇచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



వైసీపీ హయాంలో రేషన్ డీలర్ల వ్యవస్థ నిర్వీర్యం: మాధవరావు



ప్రజాశక్తి-రామచంద్రాపురం(తిరుపతి రూరల్): గత వైసీపీ ప్రభుత్వం రేషన్ డీలర్ల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఏపీ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు దివిలీల మాధవరావు అన్నారు. బుధవారం తిరుపతిలోని ఓ ప్రైవేటు సమావేశ మందిరంలో రేషన్ డీలర్ల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఎండియు వ్యవస్థను తీసుకువచ్చి రేషన్ డీలర్ల పొట్ట కొట్టిందని ఆరోపించారు. 2014-19 మధ్యకాలంలో అప్పటి సీఎం చంద్రబాబు డీలర్ల కమిషన్‌ను రూ.20 నుంచి రూ.100కు పెంచారని, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా పంపిణీల ద్వారా డీలర్లకు గత టీడీపీ హయాంలో రూ.90కోట్ల అదనపు ఆదాయం చేకూరిందన్నారు. అప్పట్లో ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద మూడు టన్నుల ఈపాస్ కాటాలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈపాస్ కాటాలను మరమ్మతుల పేరుతో వైసిపి ప్రభుత్వం మూలపడేసి రేషన్ డీలర్లకు తక్కువ కొలతలతో స్టాక్ ఠింటే వారిని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని రేషన్ డీలర్ల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబుని కలిసి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు కోరుకున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలోగుంటూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మల గాంధీ, ప్రధాన కార్యదర్శి పిటిఎల్ వరప్రసాద్, కుమారస్వామి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

జిల్లా కమిటీ ఎన్నిక

తిరుపతి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సిహెచ్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జెహెచ్ సాల్మన్ రాజు, కోశాధికారిగా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా నిమ్మకాయల రవి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి.హేమలత, ముఖ్య సలహాదారులుగా ఇక్బాల్, సెక్రటరీలుగా చంద్రారెడ్డి, కోటేశ్వరరావు నాయుడులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'దేశం గర్వించ దగ్గ స్థాయికి ఎదగాలి'



విద్యార్థులకు ఇనుప పెట్టెలను అందిస్తున్న ఫౌండేషన్ ఛైర్మన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల సౌజన్యంతో బుధవారం మంగళం జెడ్పీ ఉన్నత పాఠశాల మంగళం ట్రెండ్స్‌లో భరతమాత చిత్రపటాల వితరణ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసీయ విద్యాలయ బాలికల వసతి గృహాలకు ఇనుప పెట్టేలను విద్యార్థులకు అందించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప విద్యాశాఖాధికారి బాలాజీ మాట్లాడుతూ కన్నతల్లి, ఉన్నఊరు, భరతమాత పట్ల పిల్లలు చిన్నప్పటి నుంచి దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. బాధ్యతగా పెరిగి దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల మాట్లాడుతూ తనకు పిల్లలంటే ఇష్టమని, దేశమంటే ప్రగాఢమైన ప్రేమాభిమానాలున్నాయన్నారు. సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సిహెచ్.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు విద్యారంగంలో విద్యార్థుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కేశవులునాయుడు, నాగరాజు, సాంబిరెడ్డి, దేవరాజులు, సుబ్రహ్మణ్యం, మంజునాథ్ గుప్త, దాము తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల కుటుంబాలకు భరోసా'



బాండ్‌లు, బ్యాగులు అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఉపాధ్యాయులుగా పని చేస్తూ ప్రమాదవశాత్తు కానీ, అనారోగ్య కారణాలతో మరణించిన వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడానికి యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకాన్ని ప్రారంభించి, కొనసాగిస్తున్నదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు తెలిపారు. బుధవారం పుత్తూరులోని బాలికల ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకంలో సభ్యులుగా చేరిన ఉపాధ్యాయులకు బాండ్లు, బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో యూటీఎఫ్‌లో సభ్యులుగా ఉన్న ఉపాధ్యాయులు అనుకోకుండా మరణించినప్పుడు వారి కుటుంబానికి ప్రస్తుతం రూ.లక్ష విరాళంగా అందిస్తున్నా మన్నారు. జిల్లాలో ఇప్పటికి రెండు వేల మందికి పైగా ఉపాధ్యాయులు కుటుంబ సంక్షేమ పథకంలో సభ్యులుగా ఉన్నారని, భవిష్యత్తులో మరింత ఎక్కువ మంది ఈ పథకంలో చేరి ఉపాధ్యాయ కుటుంబాలకు మరింత బాసటగా నిలవాలన్నారు.

భారతదేశ విభజన భయాందోళనల సంస్మరణ దినోత్సవం



ప్రజాశక్తి-క్యాంపస్: భారతదేశ విభజన భయాందోళనల సంస్మరణ దినోత్సవాన్ని బుధవారం తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. విద్యార్థి సంక్షేమ శాఖ డీన్ ప్రొఫెసర్ ఎస్.దక్షిణామూర్తి శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఐఆర్ఎస్(రిటైర్డ్) ఎ.పి.నాయుడు విచ్చేశారు. వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తితో కలిసి దీపప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విభజన చారిత్రక సందర్భం, మానవ ప్రభావాన్ని ప్రతిబింబింపచేసారు. ప్రస్తుత కాలంలో ఐక్యత, సామరస్యం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పారు. యువతలో అవగాహన పెంపొందించడంలో విద్యా సంస్థల పాత్రను కూడా వర్ణించారు. విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్‌లు, సిబ్బంది అందరూ ముఖ్య అతిథి పంచుకున్న విభిన్న అనుభవా ల నుంచి ఉత్కంఠ భరితమైన సంఘటనలను ప్రత్యక్షంగా అనుభవించారు. ఉపకులపతి జిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ భారతదేశం గత చారిత్రక కథనాలను భద్రపరచడానికి, విభజన నుంచి పాఠాలు భవిష్యత్ తరాలకు అందించబడటానికి విశ్వవిద్యాలయం నిబద్ధతను నొక్కి చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆర్.జె.రమాశ్రీ, అకడమిక్ డీన్ రజనీకాంత్ శుక్లా, విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి రవాణాకు పాల్పడుతున్న వారి వివరాలు బహిర్గతం చేయాలి

- సిపిఎం డిమాండ్



ప్రజాశక్తి-సత్యవేడు: తమిళనాడుకు సరి హద్దుగా ఉన్న సత్యవేడు మండలం మదనంజేరి ప్రాంతాల్లో జోరుగా గులక మన్ను అక్రమ తరలింపు కార్యక్రమాలు ఆలస్యంగా మంగళవారం నాడు బయటపడిందని సత్యవేడు మండల సిపిఎం కార్యదర్శి మిలుగు రమేష్ తెలిపారు. బుధవారం ఆయన సత్యవేడులో మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు కొన్ని టిప్పర్ లారీలను స్వాధీనం కూడా చేసుకున్నారన్నారు. ఇదిలా ఉండగా ఈ మట్టి తవ్వకాలకు ఎవరు ఎన్ఓసీలు ఇచ్చారు..? అక్రమ తరలింపుకు బరితెగించింది ఎవరు..? ఇందులో క్రియాశీలక పాత్ర ఎవరిది? అన్న విషయాలు రెవెన్యూ శాఖ అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఓ పక్క ఎమ్మెల్యే ఆదిమూలం మాత్రం అక్రమ కార్యకలాపాలకు అవకాశం లేకుండా చూడాలని ఇటు కలెక్టర్, అటు ఎస్పీలను ఇటీవల కలిసి వినతి పత్రం సమర్పిస్తూ వస్తున్నారన్నారు. సత్యవేడు మండలంలో మాత్రం ఎర్రమట్టి మాఫియా అక్రమ రవాణాలో జోరు పెంచుతోందని మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాల్లో వందలాది కోట్ల రూపాయల మట్టిని తరలించి పత్తి విడుదలను సర్వనాశనం చేసి మరల ఇప్పుడు ఎవరి అండదండలు చూసుకొని బరితెగించి సవాల్ విసిరి మరి దోపిడీకి పాల్పడుతున్నారనన్నారని ప్రశ్నించారు. ఈ మట్టి మాఫియాపై మండల అధికారులు కఠిన చర్యలు తీసుకొని ఉక్కుపాదం మోపితే తప్ప విరాగడాలకు అడ్డుకట్ట వేయలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. గత నాయకుల దానికి తోడు అధికారుల ఆలసత్వంతోనే ఇదంతా జరుగుతోందని ఎద్దేవా చేశారు. మట్టి తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

వర్సిటీలో అకడమిక్ కన్సల్టెంట్లకు జీతాలు ఇవ్వండి

- అఖిలపక్ష విద్యార్థి సంఘాలు



ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీయూలో గత రెండున్నర నెలలుగా ఎటువంటి(ఆర్డర్) ఉద్యోగ ఉత్తర్వులు లేకుండా కళాశాల అధ్యక్షులు నోటి మాటతో పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్లకు వెంటనే 11నెలల ఆర్డర్ ఇచ్చి, జీతాలు ఇచ్చేలా చూడాలని అఖిలపక్ష విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావుకు, ఆచార్య భూపతి నాయుడుకు బుధవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ వర్సిటీలో కొంతమంది సీనియర్ అకడమిక్ కన్సల్టెంట్లు దాదాపుగా 15, 20, 25 సంవత్సరాలకు పైగా నిరంతరం వర్సిటీ కోసం, వర్సిటీ అభివృద్ధిలో తమదైన పాత్రను పోషిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు వలన విద్యార్థుల సంఖ్య వర్సిటీలో పూర్తిగా పడిపోయిందని, దాన్ని సాకుగా చూపి అకడమిక్ కన్సల్టెంట్ల జీవితాలతో ఆడుకోవద్దని సూచించారు. వర్సిటీలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులు ఎన్నో వ్యయ ప్రయాసలకులోనై, కుటుంబ భారంతో, ఇంటి బాడుగలు కట్టలేక, నిత్యవసరాలు కొనలేక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన విద్యా సంవత్సరంలో పిల్లల చదువులకై డబ్బులు వెచ్చించలేక, వారి ఆర్థిక పరిస్థితిని ఇంకొక్కరికి పంచుకోలేక బడుగు, బలహీన వర్గాల అకడమిక్ కన్సల్టెంట్లు చాలా సతమతమవుతున్నారని తెలిపారు. గతంలో అకడమిక్ కన్సల్టెంట్లలకు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి జీవో ఆర్‌టి-110 ప్రకారంగా 11నెలలు ఉత్తర్వులు వున్నా కూడా, ఎటువంటి సమాచారం లేకుండా, ఉత్తర్వులు ఇవ్వకుండా ఇప్పటికి 2నెలలు పూర్తైయి 3వ నెల జరుతున్న ఎస్వీయూ అధికారులు ఎటువంటి సమాచారం తెలుపకుండా కాలయాపన చేస్తున్నప్పటికి అకడమిక్ కన్సల్టెంట్స్ వారి విధులను వారు నిర్వర్తిస్తున్నారన్నారు. వారికి వెంటనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల నేతలు ఎస్ఎఫ్ఐ నేతలు అక్బర్, రవి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున, లా స్టూడెంట్స్ సుందర్ రాజు, బజారి, ఎన్ఎస్యూఐ నాయకులు, హేమాద్రి, అశోక్ కుమార్, మేఘనాథ్, బజారి, ప్రేమ్, కొండ యుగంధర్, బీడీఎస్ జెడి ప్రసాద్, జిజేఎస్ మహేంద్ర నాయక్, ఏపీ వీహెచ్ఎస్ రూకేష్, ముని, నరేష్, సాయి, దినేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-క్యాంపస్: రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మహిళా వర్సిటీ విద్యార్థి ఎంపికైనట్లు వర్సిటీ వ్యాయామ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.సారా సరోజినీ తెలిపారు. ఈ నెల 11న ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లా జట్టు ఎంపిక కాగా వర్సిటీ విద్యార్థులు జూనియర్ విభాగంలో బీటెక్ చదువుతున్న హర్షిత, మేఘన ఎంపికయ్యారన్నారు. సీనియర్ విభాగంలో రమ్య, గౌతమి, మౌనిక, పల్లవి ఎంపికైనట్లు వివరించారు. వారిని వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ వన్నెం ఉమ, రిజిస్ట్రార్ ఏన్.రజిని అభినందించి ప్రోత్సహించారు.

'అక్రమాలపై విచారణ జరిపించాలి'

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీయూలో కోపరేటివ్ స్టోర్స్‌లో గత పాలనలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ జిల్లా సహకార సంస్థ అధికారిని కే.లక్ష్మిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద గౌడ్, కార్యదర్శి ఆర్కే నాయుడు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మైలారి అశోక్ లు కోరారు. కోపరేటివ్ స్టోర్స్‌లో కొనుగోలు అనేక అక్రమాలు జరిగాయని, మహాజన సభ అనుమతి లేకుండా నిబంధనలు పాటించకుండా నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపించాలని వారు కోరారు. నాయకులు, భీష్మ, శ్రీరామ్, రామాంజి, రాజు పాల్గొన్నారు.

హైమావతికి డాక్టరేట్ ప్రదానం



ప్రజాశక్తి-రామచంద్రాపురం (చంద్రగిరి): శ్రీ విద్యా నికేతన్ విద్యాసంస్థలలో 27సం వత్సరాలుగా పనిచేస్తూ ప్రస్తుతం ఎంబీయూ నర్సింగ్ కళాశాలలో పనిచేయుచున్న బి.హైమావతి గ్రంథాలయ శాస్త్రంలో "ఇంపాక్ట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఆన్ రీడింగ్ హేబిట్స్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ ఆన్ యూనివర్సిటీస్ లోకేటెడ్ ఇన్ చిత్తూరు జిల్లా ఏ స్టడీ" అనే అంశంలో పరిశోధన చేసినందుకు గాను డాక్టర్ ప్రదానం చేసినట్లు భారతీయార్ యూనివర్సిటీ కోయంబత్తూర్ పరీక్షల నియంత్రణ అధికారి తెలిపారు. ఈమె తన సిద్ధాంత వ్యాసాన్ని ప్రొఫెసర్ కొంగర సురేంద్ర బాబు ఎస్వీయూ ప్రధాన గ్రంథాలయ అధికారి పరివేక్షణలో పరిశోధనను చేశారు. తన పరిశోధన పూర్తి కావడానికి సంపూర్ణ సహాయ సహకారాలను అందించిన ఎంబీయూ ఛాన్సులర్ డాక్టర్ మంచు మోహన్ బాబు, ప్రొ ఛాన్సలర్ మంచు విష్ణుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల పంపిణీ



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: కెనరా బ్యాంక్ విద్యాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ చేశారు. స్థానిక కెనరా బ్యాంక్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మావతి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించారు. కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్ పాండురంగ మితంతయ్య, డిప్యూటీ జనరల్ మేనేజర్ జిఎన్ మూర్తి, విద్యార్థులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మాంసం దుకాణాలు మూసేయాలి: కమిషనర్

ప్రజాశక్తి-నాయుడుపేట: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాయుడుపేట పట్టణ పురపాలక సంఘం పరిధిలో అన్ని మాంసపు దుకాణాలు మూసివేయాలని మున్సిపాలిటీ కమిషనర్ ఎం.జనార్ధన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో ఎక్కడ కూడా జంతువులను, కోళ్లను వధించి మాంసాన్ని విక్రయించవద్దని సూచించారు. ఈ నియమాలను అతిక్రమించిన వారిపై భారీ జరిమానాలు విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లు, కార్యదర్శులే కీలకం

ప్రజాశక్తి-ఓజిలి: గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లు, కార్యదర్శుల పాత్రే ఎంతో కీలకమని ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ అరుణారెడ్డి, ఎంపీడీవో రజినీకాంత్, డీఎల్‌పీవో రవీంద్ర బాబులు హాజరైయ్యారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రానికి తీసుకువెళ్లి గ్రామాల్లో తడి, పొడి చెత్తను సేకరించి వాటి నుంచి సంపద తయారు చేసే విధానంపై అవగాహన కల్పించారు. పారిశుధ్యం, ఘన వ్యర్ధాల నిర్వహణపై క్షేత్ర స్థాయి పర్యటన పారిశుధ్యం తదితర అంశాలపై శిక్షణలో వివరించారు. గ్రామాల్లో మంచినీటి సౌకర్యం, వీధి విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డి మోహన్, డిడివోలు షేక్ సిరాజ్, రేణుక, రమేష్, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

కోట ఎంపీడీవోగా భవాని బాధ్యతలు

ప్రజాశక్తి-కోట: ఎన్నికల నేపధ్యంలో కోట ఎంపీడీవో భవాని చిత్తూరు జిల్లా నింద్ర మండలానికి బదిలీ అయ్యారు. ఇటీవల జరిగిన బదిలీల్లో తిరగి కోట మండలానికి నియమితులైయ్యారు. బుధవారం కోట ఎంపీడీవో కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు.

స్తంభాన్ని ఢీ కొన్న టిప్పర్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని కోర్టు సెంటర్ జంక్షన్ వద్దనున్న సెంట్రల్ లైటింగ్ స్తంభాన్ని మెటల్ లోడుతో వెళుతున్న టిప్పర్ తెల్లవారు జామున ఢీకొట్టింది. దీంతో స్తంభం కూలిపోయింది. టిప్పర్ ముందు భాగం నుజ్జు నుజ్జు కాగా టైర్లు పగిలి నిలిచిపోయింది. వేకువ జామున కావడంతో అక్కడ ప్రజలు లేరు. దీంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ ఏడుకొండలు తమ సిబ్బందితో కలిసి అక్కడకు చేరుకుని విద్యుత్ సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేపట్టారు. అనంతరం విద్యుత్‌ను పునరుద్ధరించారు.



ప్రజాశక్తి

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

44వ వార్షికోత్సవ

ఎడివిటి ఫీచర్ - శ్రీకాళహస్తి

ప్రత్యేక సంచిక

8 పేజీలు ఆగస్టు 2024

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు మరియు సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు

KIRAN HOSPITAL

Dr. E. KIRAN KUMAR
M.B.B.S., M.D. Gen. Medicine
Reg No. 55883, Physician & Diabetologist
Civil Asst. Surgeon Specialist
Srikalahasti

Dr. C. VIDYAVATHI
M.B.B.S., M.S. (OBG),
Reg No. 56376, Obstetrician & Gynaecologist
Civil Asst. Surgeon Specialist
Srikalahasti

Kothakoneru Street, Near Uro Kids School, P.V. Road,
Srikalahasthi - 517644. Cell: 9100302719, e-mail: drekiran459@gmail.com

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు మరియు సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు

అటవీశాఖ కార్యాలయ సిబ్బంది
తొట్టంబేడు మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ ... ప్రజల పక్షాన నిలిచి నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా రాయలసీమ జూనియర్ కళాశాల యాజమాన్యం, విద్యార్థుల తరపున పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

ROYALASEEMA JUNIOR COLLEGE

SRIKALAHASTHI




Course Offered
M.P.C., M.E.C., C.E.C.,
JEE Mains - EAMCET - CA CPT



విజేత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ
శ్రీరామ్‌నగర్ కాలనీ, శ్రీకాళహస్తి

కాయం సుబ్బరామిరెడ్డి, కరస్పాండెంట్



మాండవ్యపురం జయభారత్ రెడ్డి, ప్రిన్సిపాల్

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక
మరింత పురోభివృద్ధి చెందాలని
విలేకర్లకు, సిబ్బందికి 44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు



కాపులూరు సుబ్రమణ్యం
సర్పంచ్,
తొట్టంబేడు గ్రామ పంచాయతీ,
తొట్టంబేడు (మం)



అంకయ్య
పంచాయతీ కార్యదర్శి
తొట్టంబేడు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని,
విలేకర్లకు, సిబ్బందికి 44 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు



వి.మధుసూధన్ రావు, ప్రెసిడెంట్, కె.గోపాల్, జనరల్ సెక్రటరీ, పి.కార్తిక్ రెడ్డి ట్రెజరర్

SRIKALAHASTI CHEMIST & DRUGGISTS ASSOCIATION

SRIKALAHASTI - 517 644.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని
విలేకర్లకు, సిబ్బందికి 44వ వార్షికోత్సవ
మరియు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

BETTER EDUCATION FOR POOR CHILDREN FOUNDATION

(Reg no:178/2015) Varadaiahpalem, Cell: 7660042390



Shaik Riyaz
Founder & President




ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతీక ప్రజాశక్తి



రేణిగుంట ఎస్టేట్‌లో తిరుపతి ఎడిషన్

తెలుగు నేలపై చైతన్య కిరణం ప్రజాశక్తి... 'ప్రతి అక్షరం - ప్రజల పక్షం'గా సాగుతూ ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి అసలుసిసలైన ప్రతీక.. ఇది అక్షర తూటాలతో అవినీతి, అక్రమాలను చీల్చి చెండాడుతుంది. ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడుతుంది. ధనస్వామ్యంపై ధ్వజ మెత్తుతుంది. నిస్సహాయుల తరుపున నికరంగా నిలబడుతుంది. సమాజ మార్పుకు విశేష కృషి చేస్తుంది. అందుకే అది ప్రజల పత్రికగాను, కార్మిక, కష్టజీవుల పత్రికగాను గుర్తింపు పొందింది. ఈ పత్రికకు అడుగడుగునా జన సహాయం అందుతూనే ఉంది. ప్రజలే దీనికి అండాదండ. అన్ని రంగాలకు చెందిన వార్తలు ప్రచురిస్తూ ప్రజాశక్తి ప్రజల ఆదరణ పొందుతోంది. వార పత్రిక నుంచి దిన పత్రికగా, ఆ తరువాత టాబ్లాయిడ్, అనంతరం కలర్ పత్రికగా ఆవిర్భవించింది. ప్రత్యేక అంశాలతో ప్రజలను ఆకట్టుకుంటూ దినదినాభివృద్ధి చెందుతోంది. దీనిలో భాగంగానే పత్రిక అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు 44వ వార్షికోత్సవం నిర్వహించుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి ప్రస్థానాన్ని గుర్తు చేసుకుందాం.


విజయవాడలో ప్రజాశక్తి దినపత్రిక ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న సుందరయ్య, వేదికపై నంబూద్రిపాద్, మోటూరు హనుమంతరావు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

1980 సంవత్సరపు ఆఖరి రోజులు. అఖిలపక్ష రైతు ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉర్రూతలూపింది. మూడు నెలలపాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న 'ప్రజాశక్తి' ఉద్యమావసరాలకు సరిపోవడం లేదనే ఆవేదన పెరుగుతోంది. మరో వైపున పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమ బెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. అరవయ్యవ దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చుయంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అప్పటి వరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు. రాష్ట్ర కమిటీ ఆ మేరకు ప్రకటన చేసింది. ఆ ప్రకారం 1981 ఆగస్టులో వారపత్రిక ప్రచురణ ఆగింది. 'వారపత్రికగా సెలవు-దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి.

నిజానికి ప్రజాశక్తికి 80 ఏళ్ల చరిత్ర ఉంది. నలభయ్యవ దశకంలో అది ప్రజల పత్రికగా, శ్రమజీవుల వాణిగా పేరొందింది. భాషా సంస్కృతి తదితర అంశాల్లో కూడా ప్రజాప్రయోజనాలకు పట్టం కట్టింది. ఇది సహించలేని వాళ్లు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్ – ప్రజాశక్తి పాస్' అంటూ అక్కసు వెలిబుచ్చేవారు. చదువురాని వాళ్లను కూడా చైతన్యపరిచేలా పదునైన భాషలో పత్రిక రావడమే వారి ఆగ్రహానికి కారణం. ప్రభుత్వ నిర్బంధానికి గురైన తర్వాత మళ్లీ సాధారణ పరిస్థితులు ఏర్పడి పత్రికను పునరుద్ధరించినా ఆ పేరుతోగాక విశాలాంధ్ర పేరుతో వచ్చింది. మళ్లీ రాజకీయావసరాలరీత్యా 1968 నుంచి దాదాపు పదమూడేళ్ల పాటు ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రిక ప్రచురించడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. దీంతో మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. పుచ్చలపల్లి సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీలవాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఇఎంఎస్.నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య.. కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటి పేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున:ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ జయంతి ఉత్సవాలు వచ్చాయి. ఆ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

కొత్త యంత్రం.. నూతన భవనం

అప్పటికే తెలుగు దినపత్రికల్లో కొత్త పోకడలు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్త ధోరణులు తీసుకొస్తున్నది. పార్టీ సంబంధమైన వార్తలను కూడా ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఆ విధంగా 1982లో మహాసభ సందర్భంగా నాయకుల ఇంటర్వ్యూలు వగైరాలు ఎంతో విస్తృతంగా ఇచ్చింది. వనరులు, నిపుణులు ఎక్కువ. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి పాఠకుల్లో కూడా మరింత కొత్తదనం కావాలనే ఆకాంక్ష పెరిగింది. ఈలోగా ఎన్‌టిఆర్ రంగప్రవేశం, విజయం ఇవన్నీ రాజకీయాలను, మీడియాను అమితంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో బెంగాల్ నుంచి తెచ్చుకున్న పాతమిషన్‌పై పత్రికను ప్రచురించడం ఆచరణ సాధ్యం కాని విషయంగా మారింది. అందుకే ఆఫ్‌సెట్ యంత్రాన్ని తెప్పించాలని నిర్ణయమైంది. అప్పటివరకూ మార్క్సిస్టు కార్యాలయంలో ఒక భాగంగా తీసుకుని నడుస్తున్న ప్రజాశక్తికి నూతన భవనం కూడా అవసరమని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషి కాట్రగడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉన్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బిటి.రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు.

ఆఫ్‌సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పటినుంచి సాంకేతికంగానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికలవారు కూడా హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనే వాదన బలపడింది.

ప్రత్యేకతలు - ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రికస్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్టు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్‌ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ఉండటం వంటి అంశాలపై ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. పేజీల తగ్గింపు పత్రిక సర్క్యులేషన్‌ను తీవ్ర ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యకరమైన వాస్తవం. ఒక ప్రధాన దినపత్రిక నాలుగు పేజీలతో వెలువడి నిలదొక్కుకున్న ఉదాహరణ ఆధునిక తెలుగు జర్నలిజంలో మరి కనిపించదు. అయితే అది కోరుకున్న పరిస్థితి ఏమీ కాదు. వీలు చిక్కగానే ప్రజాశక్తి తిరిగి ఆరు పేజీలకు పెరిగింది. ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జతచేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేషకృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతలలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు హనుమంతరావు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలతో ధీటుగా అది ముందుకు సాగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వామపక్ష లౌకిక శక్తుల ఐక్యతను పెంచడం దాని ప్రధాన నినాదమైంది. అప్పట్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి మద్దతునిస్తూనే విధానపరమైన అంశాల్లో నిక్కచ్చిగా విమర్శలు చేసేది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1997లో విశాఖపట్నంలో మూడో ఎడిషన్ మొదలైంది. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది. 2000లో నాటి చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంతో ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో ప్రజాశక్తి పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, ఒంగోలు, రాష్ట్ర విభజన అనంతరం శ్రీకాకుళం, అనంతపురం ఎడిషన్లు వచ్చాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, పునాది, మారిన ధృక్పథం ఇవన్నీ ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి.

1990
ప్రజాశక్తికి మరోమలుపు

కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే వివిధ దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకున్నది.. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకు కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజినేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది. 1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు. దశమ వార్షికోత్సవం వాస్తవానికి రాజకీయంగా, పత్రికాపరంగా కొత్త దశకు సూచన. తర్వాతకాలంలో పత్రిక అభివృద్ధి వేగం పుంజుకుంది. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన 'దిక్సూచి' యూనివర్సిటీ విద్యార్థులను విపరీతంగా ఆకట్టుకుంది.



ఆట పాటలతో పాఠాలు...మనో వికాసానికి బాటలు

ఆట పాటలతో చిన్నారులకు చదువు పట్ల ఆసక్తిని కలిగించి, వారిలో మనో వికాసానికి బాటలు వేయడానికి కృషి చేస్తున్నారు ఉత్తమ ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం. పిల్లల్లో దాగున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆయన తరగతి గదిలో వినూత్న రీతిలో పాఠాలు బోధిస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో 22 ఏళ్ల అనుభవం గడించిన బాలసుబ్రమణ్యం చిన్నచిన్న పదాలతో, సరళంగా ఆబాల గోపాలానికి అర్థమయ్యే భాషలో ఆయన కలం నుంచి జాలువారిన రచనల వనంలో అందర్నీ విహరించేలా చేస్తారు. బాలలే లోకంగా ఆయన చేసిన రచనలు, రాసిన గేయాలు పలు పర్యాయాలు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికయ్యేందుకు దోహదపడ్డాయి. ప్రస్తుతం దిగువసాంబయ్యపాళెంలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న బాలసుబ్రమణ్యం అక్కడి విద్యార్థులను ఆటపాటలతో సాన బెడుతున్నారు. 'ప్రజాశక్తి' 44వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడు కయ్యూరు బాలసుబ్రమణ్యం గురించి మరికొన్ని విశేషాలు..



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

కయ్యూరుది మధ్యతరగతి కుటుంబం. నాన్నది పాల వ్యాపారం. అమ్మ గహిణి. నలుగురు సంతానంలో కయ్యూరు చిన్నవాడు. చిన్నతనం నుండి పాటలు, సాహిత్యం అంటే ఇష్టం. ఉపాధ్యాయ వత్తి చేపట్టాలని ఆశయం ఉండేది. గొంతులు అనుకరణ చేయడం ఇష్టం. పాటల్లో ఎస్.పి.బాలసుబ్రమణ్యం మిమిక్రీ లో నేరేళ్ళ వేణుమాధవ్, సాహిత్యంలో శ్రీశ్రీ ఆయనకు ఆదర్శం. బాలగేయాలు రాసి వాటిని పిల్లల చే పాడిస్తుండటం హాబీ. వివిధ గొంతులు, పక్షుల శబ్దాలతో పాఠ్యాంశాలకు అనుగుణంగా పిల్లలకు ఆకర్షణీయంగా బోధన చేయడం చాలా ఇష్టం. మాట్లాడే బొమ్మతో కూడా పిల్లలకు పాఠాలు చెపుతుంటారు. 2002 లో ఉపాధ్యాయ వత్తిలో అడుగు పెట్టారు. మొదటి పాఠశాల కె.వి.బి .పురం మండలం, వగత్తూరు ప్రాథమిక పాఠశాల లో ఏడు సంవత్సరాలు విధులు నిర్వహించారు. తరువాత బి.యన్ .కండ్రిగ మండలం గోవిందప్ప నాయుడు కండ్రిగప్రాథమికోన్నత పాఠశాల లో సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఐదు సంవత్సరాలు పని చేసారు. తరువాత తొట్టంబేడు మండలం,పెన్నలపాడు ప్రాథమిక పాఠశాల లో పది సంవత్సరాలు పని చేసారు. ప్రస్తుతం అదే మండలం దిగువ సాంబయ్యు పాళెం ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్నారు.

బహుముఖ ప్రతిభాశాలిగా

కయ్యూరు బాలసుబ్రమణ్యం ఉపాధ్యాయుడిగానే కాకుండా కవిగా, రచయితగా, గాయకుడిగా, వ్యాఖ్యాతగా, మిమిక్రీ కళాకారుడిగా రాణిస్తున్నారు. ముఖ్యంగా బాలల కోసం తనదైన శైలి అక్షరాలతో తెలుగుతల్లికి కవన నీరాజనం చేస్తున్నారు. ఆయన రాసిన బాలకిరణాలు, మనో కెరటాలు, అక్షర సమరం కవితా సంపుటిలు అందరిమన్ననలను పొందాయి. తొట్టంబేడు మండలంలోని దిగువ సాంబయ్యపాలెం ప్రాథమికపాఠశాలలో సెకండరీగ్రేడు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బాలు వివిధ కార్యక్రమాలలో పిల్లలచే తెలుగు తల్లి, కవుల వేషాధారణలతో తెలుగు భాషా వైభవాన్ని పిల్లల్లో కల్పిస్తున్నారు. ఆకాశవాణి రేడియో కార్యక్రమంలో అనేకసార్లు కవితలను పఠనం చేసిఅందరి ప్రశంసలను పొందాడు. అనేక కవి సమ్మేళనాలలో పాల్గొంటూ తెలుగు భాషపై మమకారాన్ని చాటి చెపుతున్నారు. ఎమ్.ఎ. తెలుగు లిటరేచర్ చేసిన ఈయన పిల్లల్లో తెలుగు భాష, కళల పట్ల మక్కువ పెంచడానికి 'బాలరంజని' సాహితీ సాంస్కతిక చిత్తూరు జిల్లా శాఖను ఏర్పరచి ముందు తరాలకు తెలుగు భాష ప్రాముఖ్యతకు తెలియజేసేందుకు కషి చేస్తున్నారు. 500 పైగా కవితలు, 20 కథలు వివిధ పత్రికలలో అచ్చై అందరి మన్ననలను పొందాయి. అంతేకాక ఉపాధ్యాయ రంగంలో ఆయనందించిన ఉత్తమ సేవలకు గాను జిల్లా విద్యాశాఖ నుండి రెండుసార్లు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. మిమిక్రీ, వెంట్రిలాక్విజంతో వందల కార్యక్రమాలతో 'మిమిక్రీ బాలు' గా అందరిచే ప్రశంసలందుకున్నారు. చిన్నారులచే చిత్రాలు గీయిస్తాడు. పద్యాలు, కథలు చెప్పిస్తూ ,నాటికలు వేయిస్తూ, పిల్లల్లో దేశ భక్తిని రగిలిస్తూ అటు సాహిత్య సేవలో, ఇటు కళా సేవలో రాణిస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా 'ప్రజాశక్తి'తో బాలసుబ్రమణ్యంకు ప్రత్యేక అనుబంధం ఉంది. పలు అభ్యుదయ కవితలను ఆయన ప్రజాశక్తికి పంపుతూ ఉంటారు. నిత్యం చిన్నారి పేజీలో ఆయన రచనలు, కవితలు, గేయాలు, చిత్రాలు నిత్యం దర్శనమిస్తూ ఉంటాయి. పాఠకులను పలకరిస్తూ ఉంటాయి.

అందుకున్న పురస్కారాలు



1. సహస్ర కవిమిత్ర - తెలుగు కవితా వైభవం(హైదరాబాదు)
2. ఉగాది పురస్కారం -తెలుగు రక్షణ వేదిక(హైదరాబాదు)
3. బాలమిత్ర పురస్కారం -బాలరంజని(గుంటూరు)
4. సాహితీ శిరోమణి -శ్రీ వరసిద్ధి కళాక్షేత్రం(చిత్తూరు)
5. తెలుగు భాషా పురస్కారం -తెలుగు సాహితీ సాంస్కతి సంస్థ(పలమనేరు)
6. సంక్రాంతి పురస్కారం -స్పందన సంస్థ(పూడి)
7. కుప్పం రెడ్డమ్మ పురస్కారం -చిత్తూరు
8. భగవాన్ బుద్ధ -కేంద్ర దళిత సాహిత్య అకాడమి(న్యూ డిల్లీ)
9. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం-చిత్తూరు జిల్లా
10. మిమిక్రీ బ్రహ్మ,మిమిక్రీప్రపూర్ణ -శ్రీ వరసిద్ధి కళాక్షేత్రం(చిత్తూరు)
11. కళారత్న, గురుదేవోభవ -వే ఫౌండేషన్(తిరుపతి)
12. బహుముఖ ప్రజ్ఞాశాలి -పీపుల్స్ యూత్ ఆర్గనైజేషన్(చిత్తూరు)
13. జ్యోతిరావు పూలే పురస్కారం -తిరుపతి
14. అక్షర క్రాంతి పురస్కారం - హైదరాబాద్
15. బాల సాహితీ మిత్ర -తిరుపతి
16. ఆచార్య పురస్కారం -రాజ మహేంద్ర వారం
17. సాహితీ ప్రవీణ - తిరుపతి
18. సి.నారాయణ రెడ్డి పురస్కారం-కరీంనగర్
19. ఎ.పి.జె.అబ్దుల్ కలాం పురస్కారం -తిరుపతి
20. కాళోజి పురస్కారం
21. పింగళి వెంకయ్య పురస్కారం

ప్రజల శక్తి 'ప్రజాశక్తి'

అన్నార్తులకు స్వరమై
పీడిత జనులకు గళమై
బాధాతప్తులకు గొంతుకై
వెన్నంటి నడిపించే శక్తి
అభ్యుదయ ప్రజాశక్తి

అన్యాయానికి గరళమై
అధర్మానికి కరవాలమై
అక్రమాలకి శరమై
వెన్నుతట్టి నిలిచే శక్తి
అక్షర కవచం ప్రజాశక్తి

నిత్యం పేదల పక్షం
కాపు కాసే వక్షం
నిర్భయానికి సాక్ష్యం
భుజం మోసే శక్తి
జన వాణి ప్రజాశక్తి

ఎదురించే నైజం
ప్రశ్నించే గొంతుక
బిగించిన పిడికిలి
బీదల పాలిట పెన్నిది
ప్రజా వాహిని ప్రజాశక్తి

-కయ్యూరు బాలసుబ్రమణ్యం
7780277240- శ్రీకాళహస్తి

కల్లివెట్టులో సరస్వతి దేవి విగ్రహా ప్రతిష్ట





ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ

మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో గ్రామ నివాసి, పాఠశాల పూర్వ విద్యార్థి, ఉద్యోగ రీత్యా దుబాయ్ దేశంలో ఉన్న నెల్లూరు రమేష్ రెడ్డి, సుధీర దంపతులు ఐదు లక్షల రూపాయలతో సరస్వతి దేవి ఆలయాన్ని నిర్మించి బుధవారం విగ్రహ ప్రతిష్ట చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలనే సంకల్పంతో పాఠశాలలో విద్యార్థులకు విజ్ఞానాన్ని పంచే జ్ఞానంతో పాటు విలువలు నేర్చుకోవాలన్నారు. జన్మనిచ్చిన తల్లి దండ్రులను పూజించాలన్నారు. తన ఊరి పాఠశాలకు ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో ఈ సరస్వతీ దేవి ఆలయం నిర్మించడం తన పూర్వ జన్మ సుకతంగా భావిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి తల్లిదండ్రులు సప్తగిరి గ్రామీణ బ్యాంకు విశ్రాంత మేనేజర్ సుందర్ రెడ్డి, రాజేశ్వరి, విశ్రాంత ఉపాధ్యాయులు హరి గోపాల్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు , కథా రచయిత మునిసురేష్ పిళ్ళై, లక్ష్మీ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్, ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, నాదెండ్ల మురళి, ఒబ్బుదేవి ప్రసాద్, సురేష్ బాబు, వేణుగోపాల్, లక్ష్మయ్య, దేవేంద్ర, దాసు , మాధవీలత, జగన్నాధం, దీపిక, రామదాసు, శివకుమార్, గిరిధర్ రెడ్డి, ధనంజయులు రెడ్డి, మధురెడ్డి, సర్పంచ్ రాగమ్మ తిరుపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఎన్డీఏ కూటమి నేతలు పిలుపునిచ్చారు. కూటమినేతల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో జాతీయ పతాకాలతోటి భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరిలో జాతీయవాదం పెంపొందేలా పంద్రాగస్టు నాటికి ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలని సూచించారు. బిజెపి రాష్ట్ర నేత కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



కేజీఎఫ్ తీరుగా ఇసుక దోపిడి

వైసీపీ నేత ఉన్నం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కేజీఎఫ్ సినిమాలో ముద్ర ఉంటే చాలు రాష్ట్రంలో ఎక్కడ కన్నా వెళ్లొచ్చు. ఏ ఇల్లీగల్ బిజినెస్ కైనా ఆ సీలే చూపచ్చు. ఆ మూవీకి మేమేమీ తీసిపోమన్న చందాన తొట్టంబేడు మండలంలో అధికార పార్టీ నేతల వ్యవహరిస్తున్నారని వైసీపీ మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అక్కడ ఆ సినిమాలో బంగారు గనులు తవ్వేస్తారు. కానీ ఇక్కడ ఈ మండలంలో తెల్ల బంగారాన్ని తవ్వేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆ సినిమాలో ఆ సీలును చూసి ఏ అధికారైన ట్రాక్టర్లకు, లారీలకు రైట్ రైట్ చెప్పాల్సిందేననీ, ఇక్కడ కూడా ఈ సీలు చూసి ఏ అధికారైన గులాం కొట్టాల్సిందేనని వాపోయారు. ఇప్పటికీ సరైన ఇసుక విధానం అమలు కాకపోవడంతో వైసిపి కార్యకర్తలకు ఇసుక ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అది ప్రభుత్వ రీచా..! లేకుంటే టీడీపీ రీచా అర్థం కావట్లేదని వాపోయారు. బుధవారం కూడా పెద్ద ఎత్తున టిప్పర్ల ద్వారా ఇసుక పొరుగు రాష్ట్రమైన చెన్నైకు తరలిందనీ, అధికారులు సీల్ ఉంది కాబట్టి చూస్తూ ఉండిపోయారని విమర్శించారు. పరిస్థితి ఇలానే కొనసాగితే సామాన్యులకు ఇసుక దొరకడం కష్టమనీ, మనమే పొరుగు రాష్ట్రాలకు వెళ్లి ఇసుకలు కొని తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వ పెద్దలు మేల్కొని ఇసుక దందాకు ముగింపు పలకాలని కోరారు.







పిళ్ళారి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పిళ్ళారి ఫౌండేషన్ అధినేత, సమాజ సేవకుడు పిళ్ళారి దుర్గాప్రసాద్ సేవలు చిరస్మరణీయమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కొనియాడారు. ఆయన ఆదర్శాలను కొనసాగిస్తూ సామాజిక సేవలు చేస్తున్న కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. స్థానిక సరస్వతి భాయ్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పిళ్ళారి దుర్గాప్రసాద్ జ్ఞాపకార్థంగా నిర్మించిన కళావేదికను బుధవారం ఎమ్మెల్యే బొజ్జల ప్రారంభించారు. ఈ సందర్భంగా పిళ్ళారి ఫౌండేషన్ అధినేత దుర్గాప్రసాద్ చేసిన సేవలను ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ఆయన కుమార్తె అమరావతి విద్యార్థులకు ఉపయోగపడేలా కళావేదికను నిర్మించడం గొప్ప విషయమని అభినందించారు. ఇలాంటి వారి స్ఫూర్తితో మరింత మంది దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలో అభివద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. అనంతరం ప్రతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సాహక నగదు అందజేసి సత్కరించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కేవైసీ చేసుకోండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కేవైసీ వివరాలను నమోదు చేసుకోవాలని ఆ సంఘం సీఈవో చిరంజీవి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సంఘంలో సభ్యత్వం తీసుకొని ఇప్పటివరకు ఏ విధమైన లావాదేవీలు జరపని సభ్యులు కూడా సభ్యులుగా కొనసాగాలి అంటే తమ రికార్డులను వెంటనే డిజిటలైజేషన్ చేసుకోవలసిందిగా కోరారు.

పాల సొసైటీకి ఘనమైన చరిత్ర

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

ది కాళహస్తి సహకార పాల సరఫరా సంఘానికి ఘనమైన చరిత్ర ఉంది. 1952లో సంఘాన్ని స్థాపించారు. స్థానిక కూరగాయల మార్కెట్టు వద్ద సంఘానికి శాశ్వత భవనం, ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యాలయానికి చుట్టూ 12 కిలోమీటర్ల పరిధిలో పాడి రైతుల నుంచి పాలను సేకరిస్తున్నారు. పాల సరఫరా సంఘం తొట్టతొలి ఛైర్మన్ గా మాధవరావు పవార్ వ్యవహరించారు. వారి కుటుంబ సభ్యులే సుమారు 35 సంవత్సరాల పాటు పాలక మండలి ఛైర్మన్లుగా వ్యవహరించారు. టీడీపీ హయాంలో 2016లో చివరి పాలక మండలి కొలువు దీరింది. ఛైర్మన్ గా టీడీపీ సీనియర్ నాయకుడు, తొట్టంబేడు మండలానికి చెందిన రావిళ్ల మునిరాజానాయుడు వ్యవహరించారు. పాలక మండలి పదవీకాలం 2021 నవంబర్ 6న ముగిసింది. అనంతరం వైసీపీ ప్రభుత్వం ఆర్నెళ్లపాటు తాత్కాలిక పాలక మండలిని ఏర్పాటు చేసింది. వారి పదవీకాలం మే 6వ తేదీన ముగియడంతో వైసీపీ నేత మునగాల మధుసూదన్ రావు ఛైర్మన్గా ఎన్నికయ్యారు. ప్రస్తుతం సహకార పాల సరఫరా సంఘంలో 1134 మంది పాడి రైతులు సభ్యులుగా ఉన్నారు.

రోజుకు 6 వేల లీటర్ల పాల సేకరణ

పాడి రైతులు పాల సరఫరా సంఘం ద్వారా రోజుకు 6800 లీటర్ల పాలను సరఫరా చేస్తున్నారు. 1134 మంది పాడి రైతులు ఈ పాలను ఇస్తున్నారు. వెయ్యి లీటర్ల పాలను కోవా, ఐస్క్రీమ్ తయారీకి వినియోగిస్తున్నారు. మరో వెయ్యి లీటర్లను పట్టణ ప్రజలకు విక్రయిస్తున్నారు. తక్కిన పాలను డెయిరీలు, ఇతరత్రా అవసరాలకు వినియోగిస్తున్నారు. పాలసరఫరా సంఘంలో సభ్యత్వం పొందాలంటే పాడి రైతై ఉండి కేంద్రానికి 12 కిలోమీటర్ల పరిధిలో ఉండాలి. అలా శ్రీకాళహస్తి, శ్రీకాళహస్తి టౌన్, తొట్టంబేడు మండలాల్లోని కొన్ని గ్రామాల్లో మాత్రమే పాడి రైతులకు అవకాశం దక్కుతోంది. మూడు నెలల పాటు 150 లీటర్ల పాలు సరఫరా చేసిన రైతులకు రూ.11తో సభ్యత్వం ఇస్తున్నారు. పాల సరఫరా, ఉత్పత్తులు ద్వారా సంఘం ఏటా రూ.15 కోట్ల వార్షికాదాయం పొందుతోంది. ఇప్పటి వరకు లాభాల్లో నడుస్తోందని సిబ్బంది చెబుతున్నారు. తిరుపతి జిల్లాలోనే ది కాళహస్తి సహకార పాల సరఫరా సంఘానికి మంచి పేరుంది. ఇక్కడ ఉత్పత్తులకు రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్ ఉంది.

ముక్కంటి ప్రసాదంలో కోవాకు చోటు : ఎమ్మెల్యే బొజ్జల

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

నియోజకవర్గంలో పడి పరిశ్రమ అభివద్ధికి పెద్దపీట వేస్తామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. ఇకపై ముక్కంటి ప్రసాదంలో శ్రీకాళహస్తి కోవాకు చోటు కల్పించనున్నామని హామీ ఇచ్చారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో బుధవారం ది కాళహస్తి కో-ఆపరేటివ్ పాల సరఫరా సంఘం లిమిటెడ్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో వ్యవసాయం తర్వాత పాడి పరిశ్రమ ద్వారా రైతులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకష్ణారెడ్డి హయాంలో పాడి రైతులను ఆదుకునేందుకు కో-ఆపరేటివ్ మిల్క్ సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. తాను కూడా పాడి రైతులకు అధిక లాభం వచ్చేలా ప్రోత్సాహకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పాలకు గిట్టుబాటు ధరను కల్పించడంతోపాటు పాడి రైతులకు రుణ సదుపాయం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పాల సొసైటీకి వచ్చే ప్రతి పాల చుక్కను పాలుకోవాగా మార్చి అధిక రాబడులు తీసుకొచ్చేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం పాలసొసైటీ ఇస్తున్న లీటర్ కు రూ. 32ను రూ.42కు పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి పాల సొసైటీని అనుబంధం చేసి ముక్కంటి తీర్థప్రసాదంలో పాలకోవాను చేరుస్తున్నట్లు తెలిపారు. పాల సొసైటీ అభివద్ధికి గాను పాడి రైతులకు మూడు ఎకరాల భూమిని కేటాయించి పాల సొసైటీ అభివద్ధి చెందే విధంగా కార్యాచరణ చేపడతామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కేంద్ర మంత్రులను కలిశానని, పాడి రైతులకు పాల సొసైటీ అభివద్ధికి కేంద్రం ఇచ్చే నిధుల గురించి తెలుసుకున్నానని, వాటిని



పాల సొసైటీకి పాడి రైతులకు అదే విధంగా కషి చేస్తున్నానని తెలియజేశారు. ప్రతి ఆరు నెలలకు ఒక పర్యాయం ఇలాంటి సమావేశాలు నిర్వహించి పాడి రైతుల కష్టాలను తెలుసుకొని ,వాటిని తీర్చే విధంగా కార్యాచరణ చేపడతామని తెలియజేశారు. ప్రతి పాడి రైతు కష్టం తెలుసుకొని అండగా నిలబడతానని భరోసా ఇచ్చారు. పాల సొసైటీ ఛైర్మన్ మునగాల మధుసూదన్ రావు పాల్గొన్నారు.

సామాజిక సేవలో షేక్ రియాజ్





ప్రజాశక్తి- వరదయ్యపాలెం

మనిషన్నాక కూస్తంత కళాపోషణే కాదు... కాస్తంత సామాజిక సేవ చేయాలనే స్పృహ ఉండాలి.. వరదయ్యపాలెం గ్రామానికి చెందిన షేక్ రియాజ్ తన చిన్నతనంలో చదువుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. 20 ఏళ్ల క్రితం ఏడో తరగతిలో చేరడానికి డబ్బుల్లేక ఓ దాత సాయంతో పాఠశాలలో చేరాడు. ఎన్నో వ్యయ ప్రయాసలతో తను చదువు పూర్తి చేశాడు. తనలా ఏ విద్యార్థీ ఆర్థిక ఇబ్బందులతో విద్యను అభ్యసించ కూడదన్న మంచి మనస్సుతో పేద విద్యార్థులకు సాయం చేయడం ప్రారంభించాడు. ఆ సాయమే ఇంతింతై అన్న చందంగా పలు గ్రామాలకు విస్తరించింది. 'బెటర్ ఎడ్యుకేషన్ ఫర్ పూర్ చిల్డ్రన్' అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఆయన మాటల్లోనే..

బెటర్ ఎడ్యుకేషన్ ఫర్ పూర్ చిల్డ్రన్ అనే స్వచ్ఛంద సంస్థను 2015లో ప్రారంభించారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో దాదాపు వందమందికి పైగా విద్యార్థులను దత్తత తీసుకుని, వారికి కావాల్సిన విద్యా సామాగ్రిని ప్రతి ఏటా అందిస్తున్నారు. ప్రపంచాన్నంతటిని కరోనా గడగడలాడించిన కాలంలోనూ యువత ఉపాధి కోల్పోయి బతుకు జీవుడా అని కాలం వెళ్లదీస్తున్న సమయంలో బిఇపిసి సంస్థ అనేకమంది అభాగ్యులకు అండగా నిలిచింది. దాదాపు 25 గ్రామాల్లో 1500 పైగా కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చిన వేలాదిమంది వలస కార్మికులకు దాదాపు 3 నెలల పాటు భోజన సౌకర్యం కల్పించడంతో పాటు, వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను చూసింది. మజ్జిగ ప్యాకెట్లు, పండ్లు అందించింది. షేక్ రియాజ్ చేసిన సేవలకు స్వామి వివేకానంద, అంబేద్కర్, దిఫైటర్ ఫర్ పబ్లిక్ ఎడ్యుకేషన్, మౌలానా, అబ్దుల్ కలాం, డాక్టరేట్ అవార్డులను అందుకున్నారు.

స్నేహితుల సహకారం మరువలేనిది

కరోనా వ్యాధికి భయ పడి ప్రజలు బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రజలకు తన వంతు సేవ చేయాలి అని స్నేహితులతో చెప్పిన వెంటనే దాదాపు సంవత్సరం పైగా ఈ సేవా కార్యక్రమాలను నిర్వహించాడానికి సహకారం అందించిన మిత్ర బందం సుకుమార్, ఛాన్ బాషా, అరుణ్, మారుతి, అబ్దుల్ రహమాన్ , మాచల్, హుస్సేన్ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. వారి సహకారం వల్లే ఇంత మందికి సేవ చేసే అవకాశం లభించిందన్నారు. చదువుకోలేని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం, ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వారు చదువుకు దూరం కాకుండా చూడడమే తన ధ్యేయమని 'ప్రజాశక్తి'కి తెలిపారు. విపత్తులు సంభవించినపుడు ప్రజలకు సేవ చేయడంలో ఎపుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు. ఒక్కోసారి సాయం చేసేందుకు డబ్బుల్లేకపోయినా 'ట్రైన్'లో భిక్షాటన చేసిన సందర్భాలూ ఉన్నాయని చెప్పారు. తమ సంస్థద్వారా విద్యాసామాగ్రి, అన్నదానం, రక్తదానం, మొక్కలు నాటడం, విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించడం, కేరళ తుపాను బాధితులకు సాయం చేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు తమ సంస్థ ద్వారా చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్‌లోనూ మరిన్ని కార్యక్రమాలు చేపడతానని సంతోషంగా తెలియజేశారు.

ఐఐటి, ఐసర్ పెండింగ్ పనులు పూర్తి చేయాలి :కలెక్టర్

ప్రజాశక్తి -తిరుపతిటౌన్


కేంద్ర విద్యా సంస్థలు అయిన ఐఐటి, ఐసర్ కోర్టు పెండింగ్ కేసులు, కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు వంటి పెండింగ్ అంశాలను, ఇతర సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెస్ట్ గోదావరి, అనంతపురం కర్నూలు, విశాఖపట్నం గుంటూరు, కష్ణజిల్లా తదితర కలెక్టర్లతో సమీక్షించగా తిరుపతి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి హాజరయ్యారు.ల్యాండ్ అక్విజేషన్ డిప్యూటీ తాసిల్దారు భాస్కర్ పాల్గొన్నారు.

మేమేం తక్కువ కాదు..మాదీ అదే దారి..

- శ్రీకాళహస్తిలో రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా
- కూటమి ప్రభుత్వంపై మైనింగ్ మచ్చ
- రూ.కోట్ల ఒప్పందంతో మట్టి, ఇసుక అక్రమ రవాణా
- ఎస్‌కేఈ సంస్థ పేరిట ఇసుక ఫర్మిట్లు
- ఉచితం కాస్త ఖరీదైన వైనం
- నిద్రావస్థలో ప్రభుత్వ యంత్రాంగం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రభుత్వం మారినా నాయకుల తీరు మారని పరిస్థితి. అధికారంలో ఎవరున్నా దోచుకుని దాచుకోవడమే పరమావధిగా మారింది. కూటమి ప్రభుత్వంలోనైనా తమకు మైనింగ్ కష్టాలు తప్పుతాయన్న సామాన్యుల ఆశలకు గండిపడేలా కొందరు అధికార పార్టీ నేతల తీరు మారింది. పుష్ప సినిమాకు మించి ప్రకృతి సంపదను కొల్లగొట్టేస్తూ జేబులు నింపేసుకుంటున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టేసుకున్నట్లు అధికారంలోకి వచ్చి కనీసం రెండు నెలలు కూడా కాకముందే కొందరు నేతలు ఇసుక, మట్టిని అక్రమంగా సరఫరా చేస్తే కోట్లు కొల్లగొట్టినట్లు సమాచారం. ముఖ్యంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉత్తరాంధ్రకు చెందిన ఓ అధికార పార్టీ నేత ఎస్‌కేఈ సంస్థ పేరిట ఓ అనధికారిక ఇసుక రీచ్‌ను నిర్వహిస్తూ అందినకాడికి దోచుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఇసుక రీచ్‌ల జాబితాలో అసలు శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఒక్క ఇసుక రీచ్‌ను కూడా కేటాయించకపోవడం గమనార్హం. అయితే స్థానిక అధికారపార్టీకి చెందిన కొందరు నేతలు ఆ ఉత్తరాంధ్రకు చెందిన నేతతో చేతులు కలిపి స్వర్ణముఖిలో ఎక్కడ పడితే అక్కడ తవ్వకాలు చేస్తూ ఇసుకను సరిహద్దులు దాటించేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.



ఇసుకలో రూ.60 కోట్లు, మట్టిలో రూ.50 లక్షలు!

గత ప్రభుత్వంలోని ఇసుక అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ సామాన్యులకు తెల్లబంగారంను (ఇసుక) ఉచితంగా తీసుకెళ్లే వెసులుబాటు కల్పించింది ప్రస్తుత కూటమి ప్రభుత్వం. అయితే కొందరు అధికారపార్టీ నేతల ధనదాహం కారణంగా ప్రభుత్వ మహోన్నత లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. ఉచితంను ఇసుక మాఫియా మెల్లగా తమ కబంధ హస్తాల్లోకి తీసుకుంటోంది. ఇసుకలో ఇంత, మట్టిలో ఇంత సంపాదించాలని టార్గెట్లు పెట్టుకుని మరీ అక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. రాష్ట్రంలో అధికారం మారగానే అనధికార రీచ్‌లన్నిటినీ రద్దు చేసింది. కొత్త ఇసుక పాలసీని తెరపైకి తెస్తూ రీచ్‌ల జాబితాను విడుదల చేసింది. ఆ రీచ్‌లలో శ్రీకాళహస్తికి చోటు లేకున్నా ఓ నేత ఎస్‌కేఈ సంస్థ పేరిట ఇప్పటికీ ఇసుక రీచ్‌ను నిర్వహిస్తూ డబ్బు తీసుకుని ఫర్మిట్లు ఇస్తున్నట్లు సమాచారం. ఇదంతా అధికార యంత్రాంగానికి తెలిసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా తొట్టంబేడు మండలంలోని పెన్నలపాడు, విరూపాక్షపురం నుంచి ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయని సమాచారం. అక్కడ తవ్విన మట్టిని ఓ మాజీ ప్రజాప్రతినిధి సహకారంతో జ్ఞానాంబకండ్రిగ సమీపంలో డంప్ చేసి రాత్రిళ్లు భారీ టిప్పర్ల గుండా చెన్నైకు తరలించి సొమ్ముచేసుకుంటున్నట్లు సమాచారం. ఒక్కో టిప్పర్‌కు రూ.60 నుంచి రూ.80 వేలు ముడుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన అక్రమార్కులు ఈ నెలరోజుల్లోనే రూ.60 కోట్లు కొల్లగొట్టినట్లు తెలిసింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని స్వర్ణముఖి నది వెంబడి ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయన్న ఆరోపణలున్నాయి. ఇదిలా ఉంటే తొట్టంబేడు మండలంలోని తాటిపర్తి, కల్లిపూడి ప్రాంతాల్లోని చెరువుల్లో మట్టిని తవ్వి పరిశ్రమలకు విక్రయించేందుకు కొందరు అధికారపార్టీ నేతలు రూ.50 లక్షలు ఒప్పందం చేసుకున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే పోలిగుంట చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు చేస్తుండగా ట్రాక్టర్ కింద పడి ఓ డ్రైవర్ ప్రాణాలు కోల్పోయిన ఘటన మూడు రోజుల కిందటే చోటు చేసుకోవడం గమనార్హం.



అధికారుల కవరింగ్

నియోజకవర్గంలో కొందరు అధికారపార్టీ నేతలు జరుపుతున్న మైనింగ్ మాఫియాపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నా కన్నెత్తి చూడని అధికారులు ఓ ప్రాణం బలికావడంతో ఎట్టకేలకు మేల్కొన్నారు. విరూపాక్షపురం వద్ద నిర్వహిస్తున్న అనధికార ఇసుక రీచ్‌ను సీజ్ చేస్తున్నట్లు ప్రకటన ఇచ్చారు. నియోజకవర్గంలో ఇసుక తవ్వకాలకు అనుమతులు లేవనీ, ఎవరైనా తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవంటూ ట్రెంచ్‌లు కొట్టి వచ్చారు. అయినా యథేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతుండటం కొసమెరుపు.



సాధారణ రైతు కుటుంబం నుంచి రాజకీయ నాయకునిగా

బాలగురువం బాబు

ప్రజాశక్తి- సత్యవేడు



సత్యవేడు నియోజకవర్గంలోని మళ్లవారిపాళెం పంచాయతీ రామచంద్రాపురం గ్రామంలో 1984లో బి.శివలింగయ్యకి మూడవ సంతానంగా బాలగురువం బాబు జన్మించారు. నాయుడుపేటలో డిగ్రీ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకున్నారు. సీనియర్ నేత, ప్రజాసేవకుడైన తన తండ్రి అడుగుజాడలో నడుస్తూ ప్రజాసేవ చేయడమే ముఖ్య ఉద్దేశంగా భావించి 2008లో జన సంఘం ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీని స్థాపించి మండలంలోని సెజ్ పారిశ్రామిక వ్యక్తులతో రైతులు, పేద ప్రజల పక్షాన నిలబడి అనేక భూ పోరాటాలు, ఉద్యమాలు చేసి రైతులకు, కూలీలకు అండగా నిలబడ్డారు. రైతు కూలీల సంఘంలో 2007లో జనరల్ సెక్రటరీగా పనిచేశారు. పేదల పక్షాన నిలబడి పారిశ్రామికవేత్తలతో పోరాటం చేసే సమయంలో తనపై తన కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు బనాయించడంతో ఎన్నో రోజులు జైలు జీవితం గడిపారు. తన ఆర్థిక మూలాలపై దెబ్బతీసినా భయపడకుండా ఎవరికీ తలవంచకుండా తన పోరాటపటిమను కనపరుస్తూ రాష్ట్రంలో ప్రజాసేవ పార్టీని స్థాపించి తద్వారా అన్ని జిల్లాలలో తనదైన శైలిలో జిల్లా కమిటీలను నియమించారు. రాష్ట్ర వ్యాప్తంగా మారుతున్న రాజకీయ పరిణామాలను గమనించి ప్రభుత్వం మారాలనే ఉద్దేశంతో లౌకికవాద పార్టీ అయినా నేషనల్ కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల సమక్షంలో కలిసి పనిచేయాలని నిర్ణయించుకొని 2024 సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి జరిగిన ఎన్నికలలో మూడో స్థానాన్ని దక్కించుకున్నారు. బాలగురువం చివరి వరకు కాంగ్రెస్ పార్టీలో పని చేస్తానని, రాహుల్ గాంధీని ప్రధానం మంత్రిని చేయడం తన లక్ష్యమని అన్నారు. వైయస్సార్ అడుగుజాడల్లో నడుస్తూ వైయస్ షర్మిల ఆధ్వర్యంలో పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు.





'మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం'

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి రూరల్ : మండల కేంద్రంలోని మండల మహిళా వెలుగు కార్యాలయంలో బుధవారం మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ఏరియా కోఆర్డినేటర్ ధనుంజయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్థికంగా వెనుకబడిన మహిళలను గుర్తించి వారిని గ్రామ సంఘాల్లో చేర్చుకొని ప్రభుత్వం అందిస్తున్న అనేకమైన ఉపాధి పథకాల ద్వారా వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని సూచించారు. అలాగే రాబోయే రెండు సంవత్సరాల్లో ప్రతి మహిళా ఆర్థికంగా ఎదిగి లక్షాధికారి కావడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఇందులో భాగంగానే మండల మహిళా వెలుగు సమాఖ్య కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. టి.సుప్రజ, కార్యదర్శి ఎస్.సురేఖ, కోశాధికారి కే.సుమలత, కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. శ్రీకాళహస్తి మండల ఏపిఎం మునయ్య, సీసీలు, గ్రామ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి రూరల్

స్కూల్ మేళ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ముచ్చువోలు పంచాయతీలో గల ఉన్నత పాఠశాలలో బుధవారం సుమారు 90 మంది విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, వాటర్ బాటిల్, గొడుగు, జామెంట్రీ బాక్స్, యూనిఫామ్ దుస్తులు, బ్యాగులు, మొదలైన విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నారై జలగం రాజేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ట్రస్ట్ కోఆర్డినేటర్ జి. వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



రెండేళ్లపాటు దిగ్విజయంగా...

బొల్లినేని దంపతుల అన్నదానం

- అన్నాక్యాంటీన్లు ప్రారంభమయ్యేవరకూ..
- కష్టాలు ఎదురైనా దీక్షలా సాగించారు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి ప్రముఖ యాత్రాస్థలం.. అలాంటి క్షేత్రంలో ఎంతోమంది సాధువులు, సన్యాసులు, బిచ్చగాళ్ళు ,భక్తులు ఎంతోమంది వస్తూ పోతూ ఉంటారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు రామసేతు వంతెన పక్కన ఒక అన్న క్యాంటీన్, బస్టాండ్ సమీపంలో మరో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడంతో ఎంతోమంది ఐదు రూపాయలు చెల్లించి కడుపునిండా ఆకలి తీర్చుకునేవారు. ఎంతోమంది నిరుపేదలకు ఈ క్యాంటీన్లు ఉపయోగకరంగా ఉండేది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లు మూత పడ్డాయి. దీంతో కడుపునిండా తినడానికి డబ్బు ఉంటే తప్ప ఆకలి తీర్చుకునే పరిస్థితి లేకుండా పోయింది. అటువంటి సమయంలో శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, జె.కె స్టీల్స్ అధినేత, ప్రముఖ సంఘ సేవకులు, టిడిపి సీనియర్ నాయకుడు బొల్లినేని జగన్నాథం నాయుడు ఆయన సతీమణి బొల్లినేని కళావతి దంపతులు ప్రతిరోజూ పేదల ఆకలి తీర్చాలని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఆనాటి నుండి నేటివరకూ 'ఆగస్టు 15వ తేదీకి' అన్నదాన కార్యక్రమం ప్రారంభించి రెండేళ్లు పూర్తి చేసుకోబోతుంది. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్నా క్యాంటీన్లు ప్రారంభం కానుండడంతో ఆగస్టు 15న గురువారం అన్నదానం చేసి, ఇకపై ఈ అన్నదాన కార్యక్రమాన్ని విరమించనున్నట్లు బొల్లినేని దంపతులు వెల్లడించారు.

ప్రతిరోజూ అన్నదాన స్తోత్రంతో..

ప్రతిరోజూ కొనసాగే ఈ అన్నదాన కార్యక్రమంలో బొల్లినేని దంపతులు స్వయంగా ఇంటి వద్ద వంట చేసుకుని తమ వాహనంలో అన్నం, కూరలు తీసుకుని వచ్చి శ్రీకాళహస్తి పట్టణంలోని బైపాస్ రోడ్డు పక్కన జెకె స్టీల్స్ షాపు వద్ద మధ్యాహ్నం 12 గంటలకు అన్నపూర్ణ స్తోత్రం పెట్టి పేదలకు అన్నదానం ప్రారంభించడం వారి రోజువారి దినచర్యలో భాగమయ్యింది. అప్పటికే క్యూలో వందల మంది అన్నదానం కోసం ఎదురు చూస్తుంటారు. ఎంతోమంది కూలి పనులు చేసుకునే వారు, బిక్షగాళ్లు, బాటసారులు కడుపునిండా భోంచేసి ఆకలి తీర్చుకుని వెళ్తుంటారు. ఒక్కసారి అన్నదానం చేయాలంటేనే తల ప్రాణం తోకకు వస్తుంది. అలాంటిది ప్రతిరోజూ అన్నదానానికి కావలసిన సరుకులు తెచ్చుకుని, స్వయంగా వంట చేసుకుని సమయానికి పేదలకు భోజనం పెడుతూ వారి కళ్ళల్లో ఆనందం చూశారు బొల్లినేని దంపతులు. ఇలాంటి మహా పుణ్యక్షేత్రంలో అన్నా క్యాంటీన్ లేకపోయినా, అన్నదానాలు జరగకపోయినా, బొల్లినేని అన్నదాన కార్యక్రమానికి శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో మంచి పేరు వచ్చింది. అన్నదాన కార్యక్రమానికి వెళితే రుచికరమైన భోజనం దొరుకుతుందని ఎంతోమంది ఎదురుచూస్తుంటారు. అన్నంతో పాటు సాంబారు, రసము ,మజ్జిగ వాటికి సరిపడా కర్రీస్. హోటల్ భోజనం కంటే ఎక్కువగానే అన్నదానం చేశారు. ఏదైనా పర్వదినాలు వస్తే స్వీట్లు కూడా పంచిపెట్టడం వారి ప్రత్యేకత. అన్నదాన కార్యక్రమం నిత్యం నిర్వహించడం ఎంత కష్టమైనా శ్రీకాళహస్తిలో అన్న క్యాంటీన్లు ప్రారంభమయ్యే వరకు తను అన్నదాన కార్యక్రమం నిరాటంకంగా నిర్వహిస్తామని మాట నిలబెట్టుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండేళ్ల వరకు అన్నదాన కార్యక్రమం పూర్తిచేసుకుని, ఇక ఈ కార్యక్రమాన్ని విరమించనున్నామని, తమకు సహకరించిన తమ సతీమణి కళావతికి ఆయన కతజ్ఞతలు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల కపతో పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి లో అన్నదానం కార్యక్రమం కొనసాగించే శక్తిని ఇచ్చినందుకు రుణపడి ఉంటామని అన్నారు.

'టిడిపి అధికారంలో ఉన్నపుడు శ్రీకాళహస్తి రామసేతు వంతెన పక్కన ఓ అన్నాక్యాంటీన్, బస్టాండ్ సమీపంలో మరో అన్నా క్యాంటీన్ ఉండేవి. ఎంతోమంది పేదలకు ఐదు రూపాయలు చెల్లిస్తే కడుపునిండా అన్నం పెట్టి ఆకలి తీర్చేవి.. అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లు మూతబడ్డాయి.. దీంతో పేదలకు దిక్కుతోచని పరిస్థితి.. అధికారం మారినంత మాత్రాన పేదలు నడిరోడ్డున పడకూడదని తలిచారు ఆ దంపతులు.. అంతే కఠోర దీక్షతో ఎన్ని కష్టాలు ఎదురైనా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.. రెండేళ్లపాటు దిగ్విజయంగా నడిపారు.. తిరిగి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది.. ఆగస్టు 15న అన్నా క్యాంటీన్లను పండుగ వాతావరణంలో పున్ణప్రారంభించనున్నారు. అన్నా క్యాంటీన్లను పున్ణప్రారంభించేంత వరకూ రెండేళ్ల పాటు అన్నదాన కార్యక్రమాన్ని కర్తవ్యంగా భావించి నడిపిన బొల్లినేని దంపతులు దాదాపు రోజూ వందలాదిమంది ఆకలి తీర్చిన సంతోషం, ఎంత ఆస్తులు కూడబెట్టుకున్నా రాదన్నారు. నిరుపేదల ఆకలి తీర్చామన్న ఆత్మ సంతృప్తి తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఏదిఏమైనా రెండేళ్లపాటు పేదల ఆకలి తీర్చిన బొల్లినేని దంపతుల అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా పూర్తికానుంది. తమ ఆస్తులు కరిగిపోయినా 'ఆత్మ సంతృప్తి' మిగిలిందని 'ప్రజాశక్తి' వార్షికోత్సవం సందర్భంగా తమ అనుభవాలను, ఆనందాన్ని పంచుకున్నారు.



దీక్షలా సాగిన కార్యక్రమం

అన్నదానం చేయాలనుకున్న రోజు నుండి ఇప్పటివరకు ఎన్ని కష్టాలు వచ్చినా, భారీ వర్షాలు వచ్చినా , నిత్యవసర సరుకులు, కూరగాయలు ధరలు ఆకాశాన్ని అంటినా ఎక్కడా వెనక్కి తగ్గకుండా దీక్షలాగా తీసుకుని బొల్లినేని దంపతులు అన్నదానం కొనసాగించారు. ఇంట్లో వంట చేసుకుని తినాలంటేనే ఎంతో ఖర్చు ఉంటుంది. అలాంటిది ప్రతిరోజూ వందలాదిమందికి అన్నదానం చేయాలంటే ఎంత ఖర్చు ఉంటుందో. దానికి తోడు ఎంత శ్రమ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇటు ఖర్చు, అటు శ్రమ రెండింటిని భరిస్తూ ఎక్కడ విసుగు చెందకుండా , చిరునవ్వు చెదరకుండా తమ వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికీ నవ్వుతూ అన్నం వడ్డిస్తూ బొల్లినేని దంపతులు పేదల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అన్నదానం కార్యక్రమమే కాకుండా, తమ వద్దకు ఏ సహాయం కావాలని వచ్చిన లేదు అని చెప్పకుండా సహాయం చేయడం బొల్లినేని దంపతుల ప్రత్యేకత. ఎన్నో దేవాలయాలకు విరాళాలు అందించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రముఖ సంఘ సేవకులుగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ముద్ర వేసుకున్నారు.

